


# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక


సంపుటి :15 సంచిక: 11 హైదరాబాద్ 2016 మార్చి పేజీలు 40

Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ.100/-

# నోరివారింట ఏకాహం

శ్రీ నోరి మెహెర్‌చంద్, హైదరాబాద్‌వారి ఇంట్లో ఏప్రిల్ 14 గురువారం, ఉదయం 5 నుండి సాయంత్రం 7 గంటల వరకూ అవతారుని ఏకాహం ఏర్పాటు చేశామని, బాబా ప్రేమికులు అందరూ తప్పక హాజరుకావాలని ఆయన కోరుతున్నారు. మరిన్ని వివరాలకు శ్రీ మెహెర్‌చంద్ ఫోన్- 92-46-586261 సంప్రదించగలరు.

# ఖమ్మం బాబా సెంటర్

అవతార్ మెహెర్‌బాబా ఖమ్మం సెంటర్ 53వ వార్షికోత్సవము సందర్భంగా 14.05.2016 ఉదయం 7 గంటల నుండి 15.05.2016 మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రేమిక సహవాస్ ఏర్పాటుచేయుటకు నిర్ణయించినట్లు శ్రీ ఆర్. రామచంద్రయ్య, (9848607718) ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మెహెరాబాద్ నుండి శ్రీ మెహెర్‌నాథ్ కల్చూరి ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారు. సహవాస్‌లో పాల్గొనుటకు ప్రతి సెంటరు నుండి ఎందరు వస్తున్నది ఫిబ్రవరి 29లోగా తెలియజేయవలెనని, శ్రీ రామచంద్రయ్య కోరుతున్నారు.



# రమణమూర్తి బాబాలో ఐక్యం

విశాఖపట్నం బాబా ప్రేమికులు శ్రీ ఎల్.వి. రమణమూర్తి, 2016 ఫిబ్రవరి, 18న ఉ. 11.10 ని.లకు బాబాలో ఐక్యమయ్యారని స్థానిక బాబా ప్రేమికులు తెలిపారు. పలు బాబా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న శ్రీ రమణమూర్తి సేవలు నేటి యువతకు ఆదర్శం అని పలువురు ప్రేమికులు కొనియాడారు.

# హెల్ప్‌లైన్

ప్రతి నెలా 25లోగా మెహెర్‌బాబా పత్రిక పోస్టులో మీకు అందేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. ఐతే, ఏ కారణంగానో నెల చివరిదాకా కూడా పత్రిక పోస్టులో మీకు రాకుంటే హైదరాబాద్ బాబా ప్రేమికులు శ్రీ వి.ఆర్.కె.శాస్త్రి (98492 42284), శ్రీ కాగిత రామ్ (99481 28207) లను సంప్రదించగలరు. **మీ ఇ-మెయిల్ అడ్రస్ పంపితే పత్రికను నెట్‌లో పంపగలము.** మెహెర్ నామ వ్యాప్తికి మీ బంధుమిత్రులలో కనీసం ఒకరిద్దరినైనా ప్రోత్సహించి పత్రిక వార్షిక లేక జీవిత సభ్యత్వం చెల్లింపజేయండి. పత్రిక పది వేల సైన్యంతో సమానమని గమనించగలరు.

## బాబా సందేశం

విమర్శించడమనే దురలవాటు ప్రతివాని రక్తంలో వుంది.
ఆ అవలక్షణాన్ని అదుపులో వుంచుకోవడం అత్యంత ప్రధానం.

"Criticism is in everyone's blood,
and it is real self-control not to indulge in it"

**- మెహెర్‌బాబా**

**గౌరవ సంపాదకులు**
**మల్లాది కృష్ణానంద్**
**99595-53218,**
**040-65553218**
**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
**040-65699611**

## లోపలి పేజీలలో...

1. సంపాదకీయం 5
2. మరాఠి సహవాస్ 6-10
3. బాబావారి ప్రేమ కానుక 11-18
4. అకౌంట్స్ వివరములు 19
5. లార్డ్ మెహెర్ 20-29
6. అవతార్ మెహెర్‌బాబా 122వ జన్మదినోత్సవాలు 30-35
9. వంద వసంతాల ప్రయాణం 36-38
10. ప్రార్థనలు

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218

### మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# కంకల్ సెంటర్ 35వ వార్షికోత్సవం






కంకల్ బాబా సెంటర్ 35వ వార్షికోత్సవాన్ని మార్చి 13, ఆదివారం పండుగ వాతావరణంలో వైభవంగా జరిగింది. కార్యక్రమానికి గ్రామమంతా తరలివచ్చినట్లు జనసందోహంతో సభాప్రాంగణం నిండుగా కనిపించింది. ముఖ్య అతిధులుగా మెహెరాబాద్ నుండి వార్డ్‌పార్క్స్, శ్రీ పిసి నిగం, హమీర్‌పూర్ విచ్చేశారు. మెహెర్‌బాబా గడిపిన నవజీవనం విశేషాలను వార్డ్‌పార్క్ వివరించారు. గ్రామ సర్పంచ్ శ్రీ పుల్గం సాయిరెడ్డి, సెంటర్ అధ్యక్షులు శ్రీ మైలారం రాజిరెడ్డి, శ్రీ పి. రాఘవరెడ్డి, శ్రీ లక్ష్మారెడ్డిలు సహవాస్ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు. శ్రీ ఎ. జనార్ధనరావు, నిజామాబాద్, శ్రీ యంవిఆర్‌కె బాలాజీ, తదితరులు హైదరాబాద్, ఆ చుట్టుప్రక్కలగల జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో బాబా ప్రేమికులు హాజరయ్యారు.

నిజామాబాద్ జిల్లా, కామారెడ్డికి సుమారు 15 కిమీ దూరంలో వున్న **కంకల్** చిన్న పల్లెటూరు. గ్రామ జనాభా సుమారు మూడు వేల పైచిలుకున్నారు. గ్రామంలోని ఎత్తైన కొండపైన బాబా సెంటర్ నిర్మాణం జరిగింది. ఇందుకు రమారమిన మూడు ఎకరాల స్థలాన్ని 1979 ప్రాంతంలో స్థానిక గ్రామపెద్ద శ్రీ ముద్దాం నర్సయ్య విరాళంగా ఇచ్చారు. ఆనాడు బాబా ప్రేమికులు శ్రీ గులాబ్‌దాస్ పాంచాల్ బాబా ప్రార్థనా మందిర నిర్మాణం కోసం శంఖుస్థాపన చేశారు. కాగా, సుమారు రెండేళ్ళ వ్యవధిలోనే ఈ నిర్మాణాన్ని పూర్తిచేసుకుని, 1982 మార్చి 8న శ్రీ రెంటాల సూర్యనారాయణమూర్తి, నిజామాబాద్ లాంఛనంగా ప్రారంభించారు.

నగర రణగొణ ధ్వనులకు దూరంగా ఎత్తైన కొండపై, మెహెరాబాద్‌లో బాబా సమాధి ప్రాంతాన్ని గుర్తుచేసేలా ప్రశాంత వాతావరణంలో వున్న ఈ ప్రాంగణాన్ని ఇంతవరకూ చూసివుండనివారెవరైనా వుంటే వీలుచూసుకుని తప్పక సందర్శించివల్సిన పవిత్ర స్థలమిది.

# సంపాదకీయం చిన్ని ఆలోచనలు

చిన్ని చిన్ని విషయాలు, పిచ్చి ఆలోచనలతో
మనస్సు పాడుచేసుకోవద్దు.
ప్రతి క్షణం వాపోవద్దు.
ఎక్కువగా ఆలోచిస్తే, మీ బుర్ర వేడెక్కుతుంది.
చివరాఖరకు, ఏ పని చేయలేని పరిస్థితి తలెత్తుతుంది.

***

**చెట్టు మీద పండుటాకులాగా వుండొద్దు.**
చెట్టు మీద నుంచి తెగిన ఆకు
గాలివాటంగా, ఎటు గాలి వుంటే
ఆ దిక్కుకు ఎగురుతూ పోతుంది.
**అలాకాదు...**
రాతి శిలలా నిలబడు.
ఏ విపత్కర పరిస్థితి ఎదురైనా,
ఆ శిల కదలక మెదలక
నిఖార్సుగా నిలబడుతుంది కదా!!

***

ఏదైనా
దోమ లేదా జోరీగ
నీవెంట పడి డిస్టర్బ్ చేస్తుంటే నీవేం చేస్తావ్!!
దాని గురించి భయంతో బెంబేలు ఎత్తుతావా?
లేదు కదా!!
చేత్తో దాన్ని దూరంగా తరిమి కొడతావ్.

***

అదే మాదిరిగా, ప్రతి చిన్ని విషయం గురించి
**తెగ ఆలోచించకు. నిజం తెలుసుకో!!**
ఈ ప్రాపంచిక విషయాల గురించి ఎక్కువగా ఆలోచించేవారందరూ
పగటి కలలుకంటూ వుంటారు.
నీవు చూస్తున్న ఈ ప్రపంచం అంతా మాయ. ఓ కల. ఇది నిజం కాదు.
భగవంతుడు ఒక్కడే సత్యం!! భగవధ్యానంలో గడపడం అలవరుచుకో అన్నారు
**మెహెర్‌బాబా!!**

# మరాఠీ సహవాస్

**గత సంచిక తరువాయి.**

నా మాటలు, నా సందేశాలు, నా ప్రవచనాలు
మీరు ఎన్నడైతే ఆచరణలో అమలు చేయగలరో
ఆనాడే వాటిని పలువురికి చెప్పడానికి ప్రయత్నించండి.
అంతేగాని మీరు ఆచరించలేని, అనుసరించలేని
నా ప్రవచనాలను, నా సందేశాలను పలువురికి తెలియజేయడానికి
మీరు ప్రయత్నించడం వృద్ధా అన్నారు.
అబ్దుల్ మాజిద్ ఖాన్ నాకు నీ అవతార తత్త్వంపై అనంతమైన నమ్మకం వుందన్నాడు.
కాబట్టి నేను నీ గురించి గట్టిగా ప్రజలందరికీ చెప్పగలను అని అన్నాడు.
బాబా సమాధానమిస్తూ, అవును! నీ గురించి నాకు తెలుసు. నీకు నాపై గట్టి నమ్మకముంది.
నీవు ఒక ఆణిముత్యంలాంటివాడివని బాబా కితాబిచ్చారు. ఆ దరిమిలా 15 నిముషాలు విరామం ప్రకటించారు. అనంతరం సమావేశ హాలులో హాజరైన సహవాసీలనుద్దేశించి బాబా తన ప్రసంగం ఇలా కొనసాగించారు.

*****

నేను పురాణ పురుషుడను.
నేను మీ అందరిలో వున్నాను. అన్నింటా వున్నాను.
మండలి సభ్యుడైన ఏరుచ్ "నేను ఏరుచ్‌ని" అని చెబితే,
ఏరుచ్ చెప్పే **'నేను'**కి, అలాగే నేనుగా చెప్పే **'నేను'**కి చాలా తేడావుంది.
ఏమిటా తేడా అంటే **'నేను'** అనాదిగా భగవంతునిగా అవతరిస్తున్నాను.
ఏరుచ్ నేను అంటే, నేను మనిషిని, పురుషుడిని అని అర్థం వస్తుంది.
మరి నేను, అనంత సత్యాన్ని. అపరమితుడిని. అవిభాద్యుడ్ని.
నేను పురాణపురుషుడిని అని చెబితే, నన్ను తప్పించి మరేమీ లేదు.
అదే ఏరుచ్ చెప్పిన నేనులో నిజం లేదు.
ఆ **'నేను'** పరిమితమైనది. ద్వంద్వంతో కూడుకున్నది.
భగవద్వచనం చదివిన తర్వాత
మీరు కూడా భగవంతుడన్న విషయం మీకు అర్థమౌతుంది.
అయితే అంతమాత్రాన మీకు మీరుగా నేను భగవంతుడిని అని చెప్పుకోలేరు.
నేను చెప్పుకున్నట్లు మీరు భగవంతుడిని అని చెప్పుకోలేరు.

ఎందుకంటే మీకా అనుభవం లేదు కాబట్టి.
భగవద్వచనంలో ఈ విషయాలన్నీ స్పష్టంగా పేర్కొనడం జరిగింది.
గతంలో ఎన్నడూ ఇలాంటి విషయాలు ఇతర ఆధ్యాత్మిక గ్రంధాలలో
ఎక్కడా చెప్పలేదు. ఎందరో ఋషులు, మునీశ్వరులు
నా సాంగత్యం కోసం ఎదురు చూస్తుంటారు.
మీరు ఈ సహవాస్‌లో పాల్గొంటున్నందుకు మీరెంతో అదృష్టవంతులు.
ఈ యుగావతారుడినైన నా సమక్షంలో మీరు ఈ సహవాస్‌లో పాల్గొంటున్నందుకు
మీరెంతో అదృష్టవంతులు.
ఆ తర్వాత, తెలుగు, హిందీ, గుజరాతీ సహవాస్‌లలో చెప్పిన మాదిరిగానే బాబా,
మహత్యాల గురించి ముచ్చటించారు.
ఈ విషయం గురించి ప్రస్తావిస్తూ చాలామంది ప్రేమికులు వారు బాబాని భౌతికంగా
వారి ప్రాంతాలలో ఫలానా రోజున దర్శించామని, బాబా కృప వల్ల చనిపోయిన పిల్ల
లేదా పిల్లవాడు తిరిగి ప్రాణం పోసుకున్నాడని, బాబా కృప వుండటం వల్లనే
తమ వ్యాపార లావాదేవీలు ఎటువంటి వడిదుడుకులు లేకుండా విజయవంతంగా
ముందుకు సాగుతున్నాయని ఉత్తరాలు రాస్తుంటారు.
తరచు కృతజ్ఞతలు తెలియజేస్తుంటారు.
ఇలాంటివారందరికీ నేను ఒక్కటే మాట చెబుతాను.
నేనెన్నడూ ఎలాంటి మహత్యాన్నీ చేయలేదు.
ఈ ఆధ్యాత్మిక మార్గంలో, ఈ ప్రేమ పథంలో మహత్యాలకు ఎలాంటి తావు లేదు.
నేను ఎన్నడూ ఎలాంటి మహత్యం ఇంతవరకు చేయలేదని బాబా అన్నారు.
అలా అదేమయినా జరిగితే నా ప్రేమికులకు నా ఎడల గల ప్రేమ, నమ్మకం వల్ల
మాత్రమే జరిగివుంటుంది. అంతేకాని, నేనుగా ఎటువంటి మహత్యము చేయలేదు.
నేను అనాదిగా మీ మధ్యకు వస్తూనే వున్నాను.
నేను చేసిన మొదటి మహత్యం ఏమంటే ఈ విశ్వాన్ని సృష్టించడమే.
నేను చేయబోయే మరో మహత్యమేమంటే **నా మౌన విరమణ.**
ఈ రెండింటి మధ్య ఎటువంటి వ్యక్తిగత చమత్కారాలు జరిగినా,
వాటితో నాకెలాంటి సంబంధం లేదు.
ప్రాపంచిక కోరికలు తీర్చుకోవడం గురించి బాబా ప్రస్తావిస్తూ ఇలా అన్నారు.
ఒక పెద్ద వ్యాపారి దగ్గరకి వెళ్ళి తనకి ఒక గుడ్డలు కుట్టుకునే సూది కావాలని అడిగితే
ఎలా వుంటుందని ప్రశ్నించారు. అతనొక పెద్ద వ్యాపారి. ఎన్నో పెద్ద పెద్ద వస్తువుల
క్రయ విక్రయాలు చేస్తుంటాడు. అలాంటివాని దగ్గరకి సూది కొనడానికి వెళితే
హాస్యాస్పదంగా వుంటుంది కదా!! అన్నారు బాబా.

సూది కావాలి అంటే వీధి చివరన వున్న చిన్న వ్యాపారి దగ్గరకి వెళితే సంతోషంగా నాలుగు పైసలు తీసుకుని మీరడిగింది ఇస్తాడు.
నేను మీనుండి కోరుకునేది మీ ప్రేమ మాత్రమే.
ఇది నేను మీకు అనేక సార్లు చెప్పాను.
మీకు నేను ముందుగా నా ప్రేమను బహుమతిగా ప్రసాదిస్తాను.
లేదంటే మీరు నన్ను ప్రేమించలేరు కదా అన్నారు.
నన్ను ప్రేమించడమంటే ఆషామాషీ విషయం కాదు.
ఆధ్యాత్మిక పథంలో ప్రేమ గురించి పుంఖానుపుంఖాలుగా వ్రాసి వుంది.
అయితే మానవ జీవిత లక్ష్యమైన భగవదైక్య సాధన కోసం మాత్రం
ఎన్నో జన్మలు ఎత్తవలసి వుంటుంది.
ఈ ప్రపంచంలో భగవంతుడిని ప్రేమించవల్సిన రీతిలో ప్రేమించే వ్యక్తి లక్షల్లో ఏ ఒక్కరో వుంటాడు. అలాంటివాడికి కొన్ని వందల జన్మల తర్వాత భగవదైక్యత లభిస్తుంది. కేవలం భగవంతుడికి ఆరతి పట్టడం, పూజలు చేయడం, భజనలు చేయడం, పూలదండలు వేయడం ద్వారా భగవదైక్యత సాధ్యం కాదు. పూజలు పునస్కారాలు, సాంప్రదాయ కర్మకాండల వల్ల భక్తునికి భగవంతుని ఎడల ప్రేమ పుట్టదు.
**భగవంతుని నుండి భక్తుడికి "ఆ ప్రేమ ఓ బహుమతిగా" అందాలన్నది, హాఫీజ్ సూక్తి.**
**ఇంతకీ ఆ ప్రేమ కానుక అంటే ఏమిటి?**
నా నిజ రూపాన్ని ఒక క్షణకాలంలో
మీరు దర్శించుకునేలా చేయడమే నేనిచ్చే ప్రేమ కానుక.
నా నిజ దర్శనం పొందిన క్షణం నుండి మీరు ఆ ప్రేమ బడబాగ్నిలో పడతారు.
సహవాసీలలో ఒకరిని ఉద్దేశించి బాబా ఇలా అన్నారు.
ఉదాహరణకు, నానాఖేర్ అంతవరకు ఏ స్త్రీని దగ్గరగా చూసి వుండలేదనుకుందాం.
స్త్రీల గురించి, వారి ప్రేమానురాగాల గురించి
అనేక విషయాలు పుస్తకాల ద్వారా చదివిన జ్ఞానమయితే వుంది.
కానీ ప్రత్యక్షంగా అతనెన్నడూ చూడలేదనుకుందాం.
అయితే, అనుకోని ఓ క్షణాన ఒక అందమైన ఆడపిల్ల ఎదుటపడితే,
నానాఖేర్ పరిస్థితి ఎలా వుంటుంది?
ఆ ఆడపిల్లను, ఆమె అందాన్ని ఆసాంతం ఆస్వాదించే వరకు అతనిలోని కోరిక చల్లారదు. సరికదా క్షణక్షణానికీ ఆమెను చూడాలని పరితపిస్తాడు కదా!!.
ఆ మాదిరిగానే, **నేను నా నిజదర్శనాన్ని నా ప్రేమ కానుకగా**
మీకివ్వకుంటే మీరు నన్ను ప్రేమించవలసిన రీతిలో ప్రేమించలేరు.

మీరు నన్నెలా ప్రేమించాలనే విషయంలో
అనేక ఉదాహరణలతో, ఎంత సుదీర్ఘ ప్రసంగం చేసినా
అది వృధానే అవుతుంది.
యుగయుగాలుగా నేను ఈ విషయాలను చెబుతూనే వున్నాను.
**ప్రేమకన్నా గొప్ప విషయం, విధేయత.**
ప్రేమ, విధేయతలకన్నా గొప్ప విషయం,
**భగవంతునికి సర్వార్పణ కావడం అత్యంత గొప్ప విషయం.**
సర్వార్పణ అంటే దేహం, మనస్సు, ఆత్మ అన్నింటినీ
భగవంతుని పాదాల చెంత వుంచడమే.
ఈ విషయాలపై కూడా అనేక ఆధ్యాత్మిక గ్రంథాలలో
ఎంతో వివరంగా ఎన్నో పేజీలలో వ్రాసి వుంది.
అయితే, నేను కోరుకునే విధంగా
ఏ ఒక్కరూ కూడా నాకు సంపూర్ణంగా సర్వార్పణ కాలేదు.
ముందుగా ప్రేమికుడు తన మనస్సును అదుపులో వుంచుకోవాలి.
మనస్సును భగవంతునికి అంకితమివ్వాలి.
మనస్సుని అంకితమిచ్చిన క్షణం నుండి
ఈ యావత్తు విశ్వంలో జరుగుతున్న జగన్నాటకం కనుమరుగవుతుంది.
ప్రేమ, విధేయత, సర్వార్పణల నడుమ గల తేడాని బాబా ఇలా వివరించారు.
**ప్రేమ** తన ప్రియతముని **"ఇచ్ఛను"** నెరవేర్చేందుకు ప్రయత్నిస్తుంది.
**విధేయత** తన ప్రియతముని ఇచ్ఛను తు.చ. తప్పక అమలుచేస్తుంది.
**సర్వార్పణ** తన ప్రియతముని **చిత్తానికి** సంపూర్ణంగా కట్టుబడి ఉంటుంది.
ప్రేమ భగవంతుడి నుండి మానవునికి లభించిన కానుక.
విధేయత సద్గురువు నుండి మానవునికి లభించిన బహుమతి.
సర్వార్పణ అనేది మానవుడు భగవంతునికిచ్చే బహుమతి.
ఆధ్యాత్మికంగా చాలా ఉన్నతమైన మాటలను
మనం ఇప్పుడు చర్చించుకున్నాం.
మీరు నా ఎదురుగుండా కూర్చుని మీ కళ్ళతో నన్ను చూస్తున్నట్లే
ఈ చుట్టుప్రక్కల వున్న పరిసరాలు, కొండలు కోనలు
అన్నింటినీ మీరు చూస్తున్నారు.
మీరు చూస్తున్నది అంతా నిజం కాదు.
ఇదంతా ఒక కలలాంటిదంటాను నేను.
అయితే మీరు నమ్మరుకాక నమ్మరు.

ఒక ఉదాహరణగా చెబుతానని, బాబా ఇలా అన్నారు.

నేను ఇప్పుడు చెప్పినదంతా, నా మండలి సభ్యుడైన సరోష్ రాత్రి నిద్రపోతూ కలలో చూస్తున్నాడనుకుందాం. అలా కలలో చూస్తూ, నేను ఇందాక చెప్పినట్లు **ఇదంతా కల అని చెప్పినా** అతను ఆ కలలోనే లీనమై అంతా నిజమని, తన కళ్ళెదుట జరుగుతోందని భావిస్తాడు. ఆ పిదప, నిద్ర నుంచి లేచాక

తాను కన్న కల గుర్తుకొచ్చినప్పుడు **నిజమే కదా !!**

తాను చూసిందంతా కల అని అప్పుడు గమనిస్తాడు.

అలాగే, మీరందరూ కళ్ళు తెరిచి వున్నా,

కలలు కంటున్నారు.

సుదీర్ఘమైన ఒక ప్రాపంచిక కల ఇది.

ఎన్నో యుగాలుగా ఇలాంటి కలలు మీరు కంటున్నారు.

ఎన్నో జన్మలెత్తుతున్నారు.

భార్యా పిల్లలు కుటుంబంతోపాటు

జనన మరణాలు పొందుతున్నారు.

ఐనప్పటికీ, మీరు చూస్తున్న ఈ అవాస్తవాన్ని,

ఈ కలల మాయా ప్రపంచాన్నే

నిజమైనదిగా మీరు భావిస్తున్నారు.

మీరు ఈ కల నుండి ఎప్పుడు నిద్ర లేస్తారో

అంటే ఎప్పుడైతే భగవత్ సాక్షాత్కారం లభిస్తుందో

ఆనాడు నే చెప్పినది నిజమని నమ్ముతారు.

మీరు చూసిందంతా కేవలం భ్రాంతి అని తెలుసుకుంటారని,

ఆనాటి చర్చను బాబా ముగించారు.

**-సశేషం**

# శ్రీమతి వసుంధర బాబాలో ఐక్యం

శ్రీమతి వసుంధర, శ్రీ పి.పి. కృష్ణమూర్తి, ఏలూరు గారి భార్య 2016 ఫిబ్రవరి, 26న రాత్రి 8.58 ని.లకు బాబా నామస్మరణలో అవతారునిలో లీనమయ్యారని బాబా ప్రేమికులు శ్రీ యం. పన్నగేశ్వరరావు తెలిపారు. హైదరాబాద్, అమీర్‌పేటలో తన కుమార్తె ఇంటిలో వున్న శ్రీమతి వసుంధర తుదిశ్వాస వరకు అవతారుని నామస్మరణతో గడిపిన ధన్యురాలని ఆయన అన్నారు. 2016 మార్చి, 16న తమ స్వగ్రామం ఏలూరులో బాబా సత్సంగ్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు.

స్వగతం శ్రీ మధుసూధన్ శ్రీధర్ పుండ్, పూణే

# బాబావారి ప్రేమ కానుక

**ఆ రోజు...1949 ఆగస్టు 21.**

నన్ను బాబా తనకు దగ్గరగా తీసుకున్నారు.
బాబా నా తలపై తన చేతిని వుంచారు.
**నీవు నాకు తెలుసు. నేను నిన్ను ప్రేమిస్తున్నానన్నారు.**
**(I Know you. I Love you).**
ఇది నా జీవితంలో మరపురాని రోజు. ఆ తర్వాత నేను బాబాను
అనేకమార్లు దర్శించుకున్నాను. అయితే ఆనాడు చూసినట్లు నేనెన్నడూ చూడలేదు.
ఆ దరిమిలా బాబాని ఓ సాధారణ మానవుడిగానే చూశాను.
నేటి వరకూ ఈ విషయాలను నేను ఎక్కడా చెప్పలేదు.
ఎందుకంటే, ఇది బాబా చేసిన మహత్యం అని ఇతరులు భావించకూడదన్నది
నా అభిమతం. ఇది బాబా మధుసూధన్‌కి ఇచ్చిన ప్రేమ కానుక.
అరుదైన వ్యాసం. ఇంతవరకూ తెలుగు అచ్చులో రాలేదని చెప్పిన కథాంశం.
ఆసాంతం చదవండి. ప్రతిస్పందించ గలరు.

*****



**ఆ** సమయంలో నా పరిస్థితి ఏం బాగోలేదు.
ఆర్థికంగా, మానసికంగా, భౌతికంగా కూడా
నా పరిస్థితి దయనీయంగా వుంది. ఓ పిచ్చివాడిలాగా వున్నాను.
ఏదో తెలియని నీరసం, అనారోగ్యంతో మంచానికి అతుక్కుపోయి వున్నాను.
నేను సంగీతమంటే చెవి కోసుకునేవాడిని.
మంచి సంగీత భరిత కార్యక్రమాలు వున్నాయంటే, ఎంత దూరమైనా వెళ్ళేవాడిని.
ఇంట్లోవాళ్ళందరూ నా గురించి, నా ఆరోగ్యం గురించి,
నా మానసిక స్థితి గురించి ఎంతో బాధపడుతున్నారు.
నన్ను ఈ స్థితి నుండి బయట పడేయడానికి, మామూలు మనిషిని అయ్యేందుకు
మా బావగారు అయనకి తెలిసిన ఒక స్నేహితుడ్ని మా ఇంటికి తీసుకొచ్చాడు.
అప్పుడు నా వయస్సు 16-17 ఏళ్ళుంటుంది.
ఆతడిని నాకు పరిచయం చేశారు. చాలా మంచివాడనిపించాడు.
హైదరాబాదు నుండి బదిలీపై పూణేకు కొత్తగా వచ్చానని చెప్పాడు.
ఆయన కూడా నాలాగానే గొప్ప సంగీతాభిలాషి.
ఆయన చాలా చక్కగా పాటలు పాడేవాడు.
ఈయన పూణేకు కొత్తగా వచ్చాడు కాబట్టి నగరంలో తెలిసినవాళ్ళెవరూ లేరు.
స్నేహితుల అన్వేషణలో వున్నాడు.
ఆయన నల్లగా పొడవుగా వున్నాడు.
హార్మోనియంపై రాగ, తాళ యుక్తంగా చక్కటి
శృతితో పాడుతుంటే మనస్సు ఎటో పోయింది.
చక్కని హిందీ పాటలు పాడాడు.
అయితే, వచ్చిన చిక్కల్లా, ఆయన పాడినవన్నీ దేవుని పాటలు.
నాకు భక్తి పాటలంటే ఇష్టముండేది కాదు.
భక్తి పాటల్ని ఏవగించుకునేవాడిని.
భజనగీతాలు కాకుండా మరేదయినా పాడమన్నాను.
కొద్దిగా వినండి !!
మీరు ఇష్టపడితే, నేను పాడే ఆ పాటను కొనసాగిస్తానన్నాడు.
లేదంటే మధ్యలోనే ఆపేస్తానన్నాడతను.
ఆయన పాడుతుంటే నన్ను నేను మరచిపోయాను.
ఆయన గాత్రం అంత మధురంగా వుంది.
మా ఇద్దరికీ మంచి స్నేహం కుదిరింది.
మా ఇంటికి తరచు వచ్చిపోతున్నాడు.

నేను వారింటికి వెళ్తున్నాను.
అలా ఒకరోజున ఒక సంగీత కార్యక్రమానికి ఇద్దరం కలిసి వెళ్ళాం.
ఆ కార్యక్రమం పుణేలోని కంటోన్మెంట్ ఏరియాలో వుంది.
అక్కడ హిందీలో భజనగీతాలు ఆలాపిస్తున్నారు.
అక్కడే నేను తొలిసారిగా సుభద్రను చూశాను.
ఆమె బాగా చదువుకుందని, బాగా పాడుతుందని
అక్కడివారు నాకు పరిచయం చేశారు.
అలాగే, ఒకరోజున మెహెర్‌బాబా కార్యక్రమనికి వెళ్ళాను.
పూణేలోని గాడేఖర్ గారి ఇంట్లో
మెహెర్‌బాబా 54వ పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నాయి.
సుమారు నాలుగైదు వందల మంది ఆ కార్యక్రమానికి హాజరయ్యారు.
నేను వారందరిలో ఒకడిగా పాల్గొన్నాను.
అక్కడ కేవలం సంగీత పరంగా కీర్తనలు బాగున్నాయని,
వినడానికి మాత్రమే వెళ్ళాను.
అక్కడ ఏం జరుగుతోందో వాటిపట్ల నేనేమీ పట్టించుకోలేదు.
ఇదిలావుంటే, నాతోపాటు వచ్చిన నా స్నేహితుడు
నేను కూడా బాగా పాడతానని, నన్నొక పాట పాడమని మైకులో ప్రకటించాడు.
నాకు రెండే రెండు భజన కీర్తనలు వచ్చు.
అవికూడా చిన్నప్పుడెప్పుడో మా అమ్మ పాడుతుండగా విన్నాను.
వాటిలో ఒక పాటని ఆ సమయంలో పాడాను.
అక్కడి వారందరికీ నా పాట బాగా నచ్చింది.
మరోపాట పాడమన్నారు.
సరేనని మరొకటి పాడాను.
అంతటితో ఆగకుండా ఇంకొకటి పాడమన్నారు.
నేను నిజం చెప్పేశాను.
నాకు రెండు కీర్తనలే వచ్చని చెప్పాను.
రెండు చేతులు జోడించాను.
అయితే, అంతక్రితం నేను పాడిన ఆ పాటలనే తిరిగి పాడమన్నారు.
అలా రెండు మూడుసార్లు నాచేత పాడించుకున్నారు.
ఆ కార్యక్రమంలో బాబా మండలిసభ్యుడైన డాక్టర్ ఘని కూడా వున్నాడని చెప్పారు.
అక్కడ వున్న బాబా చిత్రపటాన్ని చూపించి
ఆ ఫోటో ఎవరిదో తెలుసా? అని అడిగారు.

ఫోటోకు ఎలాంటి దండలూ లేవు.
చాలా చక్కగా వుందా ఫోటో.
నేను తేరిపార చూసి, అది ఆ ఇంటి పెద్దదేమోనని అన్నాను.
ఆ ఫోటోలో వున్నది మెహెర్‌బాబా అని చెప్పారు.
నాకు మరింతగా బాబా గురించి తెలుసుకోవాలనిపించలేదు.
ఆయన ఎవరైనా కానివ్వండనుకున్నాను.
నాకు బాబాల పట్ల నమ్మకం లేదని స్పష్టంగా చెప్పాను.
అంతలో ఒక పెద్దాయన, మెహెర్‌బాబాని నీవు తప్పక దర్శించుకోవాలన్నారు.
ఎందుకన్నాను.
నువ్వు ఇష్టపడతావన్నారు.
నాకేమాత్రం ఇష్టంలేదన్నాను.
దయచేసి మా మాట ఆలకించమన్నారు.
మేమందరం వచ్చే ఆదివారం మెహెర్‌బాబా దగ్గరికెళుతున్నాం.
నీవు కూడా వస్తే బాగుంటుంది.
నీకు కూడా బస్సులో టికెట్ రిజర్వుచేస్తాం, అని చెప్పారు.
రావడానికి ప్రయత్నిస్తానన్నాను.
లేదు. నీవు తప్పక రావాలని గట్టిగా చెప్పారు.
తెల్లవారితే బాబా దర్శనార్థం వెళతామన్న రోజు రాత్రి నిద్రపోతుండగా ఒక కల వచ్చింది. నా జీవితంలో నేను గుర్తుంచుకున్న కలంటూ వుంటే ఈ కల ఒక్కటే. అద్భుతమైన కల. ఆ కలలో నేను నడుచుకుంటూ వెళుతున్నాను. ఒక తెల్లని అందమైన పాలరాతి దేవాలయం కనబడింది. ఆ దేవాలయం చాలా పెద్దది. అలా చూస్తూ నిలుచున్నాను. ఆ గుడి ప్రాంగణంలో చిన్న, పెద్ద దేవాలయాలు ఇంకా చాలా వున్నాయి. అన్నీ తెల్లటి పాలరాతితో నిర్మించిన దేవాలయాలు. అక్కడున్న భక్తజనమంతా కూడా దవళ వస్త్రాలతో వున్నారు. కొందరు భజనలు చేస్తున్నారు. మరోచోట ఉపన్యాసాలు, గోష్ఠులు జరుగుతున్నాయి. అక్కడ జరుగుతున్నదంతా దూరం నుంచి చూస్తూ నిలుచున్నాను.
ఒకచోట కొంతమంది ఆడవారు హిందీలో ఏదో మాట్లాడుకుంటున్నారు.
అందులో ఒక స్త్రీ నాకేసి చూసి, ఏం కావాలని నన్నడిగింది.
దేవుడు ఎక్కడున్నాడు? అడిగాను.
దేవున్ని చూడాలని వుందా?
అవునన్నాను.
మానవరూపంలో వున్న భగవంతున్ని చూడాలనుకుంటున్నావా? అని అడిగారు.
అది సాధ్యమా? అన్నాను.

అవునన్నదామె. అయితే ఒక షరతు. ఒకసారి అయన్ని దర్శిస్తే ఇక నీవు తిరిగి వెళ్ళలేవన్నారు. కాబట్టి, ముందుగా వెళ్ళి నీ తల్లిదండ్రుల అనుమతి తీసుకుని, ఆ తర్వాత రమ్మన్నారు.

దాంతో ఒక్క ఉదుటున నేను మా ఇంటికి పరుగున వెళ్ళాను.

మా అమ్మ ఏదో పనిలో వుంది. ఆయాసపడుతూ జరిగిందంతా ఆమెకు చెప్పాను.

ఆ తర్వాత నన్ను వెళ్ళమంటావా అని అనుమతి కోరాను.

ఓరి పిచ్చివెదవా!!

ఇలాంటి విషయంలో మా అనుమతి అవసరమా అని అమ్మ అంది.

త్వరగా వెళ్ళు!! అని చెప్పింది.

దాంతో నేను తిరిగి పరుగున గుడికి చేరాను.

నేనిప్పుడు మా అమ్మ అనుమతితో ఇక్కడికొచ్చాను. ఇప్పుడు చెప్పండి.

ఆ భగవంతుడు ఎక్కడున్నాడో, ఆ దారి ఎటుందో? చెప్పమన్నాను.

ఆ ఆడవారు నాకు వెళ్ళాల్సిన దారి గురించి స్పష్టంగా చెప్పారు.

వాళ్ళు చెప్పినట్లు కొద్ది దూరం వెళ్ళానో లేదో చాలా అందమైన పెద్ద జలపాతం రంగురంగుల రాళ్ళతో ఎంతో సుందరమైన ప్రదేశం కనిపించింది.

అలాంటి ప్రదేశాన్ని నేనెప్పుడూ చూడలేదు. అంత అందమైన నీళ్లు చూడగానే చొక్కా విప్పి ఈత కొట్టాలని నీళ్ళలోకి దూకాను. నాకు అప్పుడే కాదు, ఇప్పటికీ ఈత రాదు. అలా నీళ్ళల్లో దిగగానే నేనేం చూశాననుకున్నారు. ఆ తర్వాత ఎన్నడో, చాలా రోజులకి, **"టెన్ కమాండెంట్స్"** సినిమా విడుదలయింది. ఆ సినిమాలోలాగా నేను ముందుకు నడుస్తుంటే నీళ్ళలో పెద్ద దారి ఇచ్చింది.

కొంతదూరం అలా నడవగానే ఒక పెద్ద మనిషి దర్శనమయింది.

అతను ఎంత ఎత్తున వున్నాడంటే, నేనిల్చునుంటే, ఆ వ్యక్తి ముఖం నాకు కనబడలేదు. అంత ఎత్తులో వున్నాడు. ఎంతో అందంగా వున్నాడు. ఎంతో ఆకర్షణీయంగాను వున్నాడు. ఆ వ్యక్తి అందాన్ని మాటల్లో వర్ణించలేం. అతని పాదాలు మాత్రమే కనిపిస్తున్నాయి. ఆ తర్వాత అందమైన అతని ముఖం, కళ్ళు, అందమైన నవ్వు నాకేసి చూస్తున్నట్లు వుంది. అతనికి నాలుగు చేతులు కనిపించాయి.

**ఓ నాకోసం వెతుకుతున్నవా? అన్నాడతను.**

నాకీ మాటలు నేటికీ ఇంకా గుర్తున్నాయి.

నన్ను ఫలానా ఆడవాళ్ళు పంపించగా వచ్చానని చెప్పాను.

భగంతుడి కోసం వెతికే విధానం ఇదికాదన్నాడు.

అయితేనో అన్నాను. **"నన్ను అనుసరించు"** అని ముందుకెళ్ళాడతను.

నేను అతని వెనకాలే పరుగెత్తాను.

అతనికి బాగా దగ్గరగా వెళ్ళుతున్నానసేరికి
ఆశ్చర్యకరం!! అదృశ్యమయిపోయాడు.
ఏం అదృష్టమయ్యా? అనుకున్నాను.
పట్టుకోబోయేటంతలోనే మాయమైపోయాడనుకున్నాను.
అతనిని ముట్టుకోలేకపోయినా,
కనీసం చూశాను కదా అని సర్దిచెప్పుకున్నాను.
అతను కనిపించకపోయినా అతని చుట్టూ వున్న **"ఆరా"** ముందుకు
కదులుతూ కనిపించింది. నన్ను అనుసరించు అని **"ఆరా"** చెప్పినట్లు వినిపించింది.
నేనలాగే **"ఆరా"** ఎటువెళితే అటు వెళ్ళాను.
ఆతర్వాత **"ఆరా"** ఓ పెద్ద దేవాలయ ప్రాంగణంలోకి వెళ్ళింది.
అక్కడ్నుంచి మరో చిన్న దేవాలయంలోకి వెళ్ళింది.
ఆ దేవాలయానికి చిన్న తలుపు వుంది. అది కృష్ణుడి ఆలయం.
చేతిలో వేణువుతో అందంగా వున్న కృష్ణుడి విగ్రహం ఉందక్కడ.
ఏదో భజన కీర్తన ఆలాపించమనట్లు నా చెవులకు వినిపించింది.
భైరవి రాగంలో ఒక కీర్తన పాడినట్లు గుర్తు.
ఈ సమయంలోనే ఎవరో వచ్చి నన్ను తాకారు.
కళ్ళు తెరిచితిని కదా మా అన్నయ్య, నా ఎదుట నిల్చున్నాడు.
తెల్లవారుఝామున నాలుగు గంటలయ్యింది. ఇక నిద్రలే.
రాత్రంతా ఏదో గొణుగుతూనే వున్నావు. ఏమయింది నీకీవాళ అన్నాడు...
నేనెక్కడున్నాను. ఇదంతా కల అని అప్పుడు తెలిసొచ్చింది.
ఆ కల మహాద్భుతంగా వుందనిపించింది. నా జీవితంలో ఆ రోజు అతి ముఖ్యమైనది.
ఆ తర్వాత మేము ఎనిమిది మందిమి, ముందుగా అహ్మద్‌నగర్‌లోని బాబా కార్యదర్శి
మరియు శిష్యుడైన అదీ-కె-ఇరానీ గారి ఆఫీసుకి వెళ్ళాం.
మమ్మల్ని చూసి పూణే నుండి వస్తున్నారా? బాబా ఏకాంతవాసంలో వున్నారని,
ఈ సమయంలో బాబా దర్శనార్థం అనుమతించరని మీకు తెలియదా?
ఈ సమయంలో మిమ్మల్ని ఎవరు ఇక్కడకు రమ్మనమని చెప్పారు.
రాకూడదని ఎవరూ చెప్పలేదా? అన్నాడాయన. ఎందుకొచ్చారన్నట్లు నిష్ఠూరంగా
మాట్లాడుతుంటే ఇదెక్కడి బాబా, ఇదెక్కడి బాబా కార్యదర్శి అని నేననుకున్నాను.
ఆయన మాటల్లో మర్యాద లేదనిపించింది.
ఇక పదండి పోదాం!! అన్నాను మా స్నేహితులతో.
నాకు బాబాని చూడాలని ఏమాత్రం లేదన్నాను.
అయితే ఆదీతో, మాలో చాలామందిమి బాబాను చూశాం.

ఎటొచ్చీ, కొత్తవారిని కొంతమందిని మాతో తీసుకొచ్చాం.
మేము బాబాని ఏమీ అడగం. కేవలం దూరం నుంచి బాబాని
ఈ కొత్తవారికి బాబాని చూపించి తిరిగి పూణేకి వెళ్ళిపోతాం.
అలాగయితే నేను ప్రయత్నిస్తానన్నాడు ఆదీజీ.
కానీ, ఇది బాబావారి ఆదేశాలకు విరుద్ధం.
అయన ఏకాంతవాసంలో వున్నారు.
ఈ సమయంలో ఆయన్ని ఎవరూ దర్శించుకోవడానికి రాకూడదన్నది ఆదేశం.
ఈ రోజు బాబా మెహెరాబాద్ వెళ్ళారు.
ఆయన మెహెరాజాద్‌కి తిరిగి వెళ్ళేముందు
మీరు దారిలో బాబాని దర్శించుకునేలా నేను ప్రయత్నిస్తానన్నాడు.
తిరిగి ఎన్ని గంటలకు వెళతారని అడిగితే,
ఏ క్షణమైనా ఆయన తిరిగి వెళ్ళవచ్చని ఆదీ జవాబిచ్చాడు.
బాబా ప్రయాణించే కారుని ఎవరు డ్రైవ్ చేస్తారని అడిగారు.
నేనే అన్నాడు ఆదీ.
దాంతో మమ్మల్ని చూడగానే కారు కొద్దిగా నెమ్మదిగా నడపండి,
దూరం నుండి దర్శించుకుంటామని మా స్నేహితులు ఆయనతో చెప్పారు.
సరేనన్నాడాయన.
అంతమాత్రం నేను చేయగలనన్నాడు.
ఆ పిదప మేమందరం అహ్మద్‌నగర్ పట్టణంలోకి వెళ్ళి
భోజనం చేసుకుని అహ్మద్‌నగర్ రైల్వే స్టేషన్‌కి వెళ్ళే దారిలో
మధ్యాహ్నం ఒంటిగంట నుండి బాబావారి కారు కోసం ఎదురుచూస్తూ వున్నాం.
ఒంటి గంట, రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు,
ఏడుగంటయ్యింది. సూర్యాస్తమైంది. నాలో అలసట, విసుగు ఎక్కువయ్యాయి.
సా. 7.14 నిముషాల తర్వాత ఒక్క క్షణం కూడా అక్కడ వుండనని నేను గట్టిగా చెప్పాను.
ఆ తర్వాత ఏదో ఒక బస్సులో పూణేకు తిరిగి వెళ్ళిపోతానన్నాను.
7.14 నిముషాలకి చీకటి పడుతోంది.
మీ మెహెర్‌బాబా మెహెరాబాద్ నుండి ఏ దిక్కున వస్తారని అడిగాను.
మెహెరాబాదు నుండి వచ్చే దారి చూపించారు.
నేను ఆ దిక్కుకి నిల్చుని, రెండు చేతులతో దండం పెడుతూ,
అయ్యా నువ్వు ఎక్కడున్నావో తెలియదు. నీవెక్కడున్నా నా ప్రణామములు ఇవిగో
అని చెప్పి నేను ముందుకు వెళ్ళబోయాను. నేను రెండు చేతులూ దగ్గరకు తీసుకుని
నమస్కరించే లోపలే, బాబావారి కారు మా దగ్గరగా వచ్చింది.

ఆ సమయంలో నేను కలగన్న అందమైన తెల్లని ప్రకాశవంతమైన కాంతిపుంజం
నాకు తిరిగి కనబడింది. ఒక మెరుపులాగా బాబా కారులో వచ్చారు.
నేను ఆయన్ని కారులో స్పష్టంగా చూశాను. నేను కలలో ఏదయితే చూశానో
ఆ వ్యక్తినే నేను కారులో వున్న బాబాలో దర్శించుకున్నాను.
నాకు సృహ తప్పింది. క్రింద పడిపోయాను. నన్ను దాటుకుని నా స్నేహితులందరూ
బాబావారు వచ్చిన కారు వెనకాల పరుగులు తీశారు. వాళ్ళ ఆత్రుతతో, నేను పడిపోయిన
విషయాన్ని కూడా వాళ్ళు గమనించలేదు. క్రింద పడివున్న నన్ను బాబానే చూసి,
ఆదీని కారుని ఆపమన్నారు. బాబా కారు తలుపు తీసుకొని నేలపై పడివున్న నన్ను
చూపించారు. దాంతో నా స్నేహితులందరూ నా దగ్గరకొచ్చి నన్ను బాబా దగ్గరకు
తీసుకెళ్ళారు. నన్ను బాబా తనకు దగ్గరగా తీసుకున్నారు.
బాబా నా తలపై తన చేతిని వుంచారు. నీవు నాకు తెలుసు. నేను నిన్ను
ప్రేమిస్తున్నానన్నారు. **I Know you. I Love you.**
ఇది నా జీవితంలో మరపురాని రోజు. ఆ రోజు...1949 ఆగస్టు 21.
ఆ తర్వాత నేను బాబాను అనేకమార్లు దర్శించుకున్నాను.
అయితే ఆనాడు చూసినట్లు నేనెన్నడూ చూడలేదు.
ఆ దరిమిలా బాబాని ఓ సాధారణ మానవుడిగానే చూశాను.
నేటి వరకూ ఈ విషయాలను నేను ఎక్కడా చెప్పలేదు.
ఎందుకంటే, ఇది బాబా చేసిన మహత్యం అని ఇతరులు భావించకూడదన్నది
నా అభిమతని, మధుసూధన్‌జీ తన స్వగతం ముగించారు.

*****

మధుసూధన్‌జీ బాబా ప్రేమలో ఎలా ఓలలాడాడో బాబా ప్రేమికులందరికీ తెలుసు.
మధుసూధన్‌జీ 1927 జూలై 10న సతారాలో జన్మించారు. అవతారునిపై వందలాది
భజన గీతాలు స్వయంగా రాసి, బాబా ఎదుట ఆలాపించాడు.
అవతారుని మెప్పుపొందిన ధన్యుడు మధుసూధన్.మధుసూధన్ రాసిన గీతమాలికను
పూణే బాబా సెంటర్‌వారు ప్రచురించారు.
**ఈ సందర్భంలో మరాఠీ సహవాస్‌లో పేజీ 8లో బాబా ఏమన్నారు.**
"నా నిజ రూపాన్ని ఒక క్షణకాలంలో మీరు దర్శించుకునేలా చేయడమే
నేనిచ్చే ప్రేమ కానుక. నా నిజ దర్శనం పొందిన క్షణం నుండి మీరు
ఆ ప్రేమ బడబాగ్నిలో కొట్టుమిట్టాడతారన్నారు". బాబావారి ప్రేమకానుక

*****

**బాబావారి ప్రేమకానుక అందుకున్నవారిలో మీరూ వున్నారేమో!! ఏమో!!**

# అకౌంట్స్ వివరములు

జనవరి 2016 సంచిక పేజి 35ను కొనసాగింపుగా, ఈ దిగువ సమాచారాన్ని పరిశీలించగలరు. జనవరి 2016 సంచిక పేజి 35లో పోస్టాఫీసు, బ్యాంకు ఖాతాలలో జమ అయిన జీవిత సభ్యత్వం నగదు – వడ్డీలతో కలిపి పూర్తి వివరాలు 10.01.2016 వరకు పొందుపరచడమైనది. ఆ వివరములలో క్రమ సంఖ్య 2లో పేర్కొన్నట్లు పోస్టాఫీసు, బొల్లారంలో జమచేసిన నెల వారీ ఇన్‌కమ్ స్కీం (యం.ఐ.ఎస్) జాయింట్ అకౌంట్ నెం: 8062844, దీనిపై వచ్చే నెలవారీ వడ్డీని అదే పోస్టాఫీసులో రికరింగ్ డిపాజిట్ అకౌంట్ నెం: 16904లో జమచేయడమైనది. ఈ అకౌంట్లు 2016 ఫిబ్రవరి నాటికి మెచ్యూరయి, పోస్టాఫీస్ ఎస్.బి. అకౌంట్ నంబరు 0928897290లో రూ. 6,10,298/–జమయినాయి.

**2.** అలాగే ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు, సైనికపురిలో వున్న ఫ్లెక్సీ ఫిక్స్‌డ్ డిపాజిట్ అకౌంట్ నంబరు 29152లో రు. 2,38,109/– జమలు నిల్వవున్నాయి. ప్రతి నెలా వస్తున్న జీవిత సభ్యత్వపు నగదును ఈ అకౌంట్‌లో జమ చేస్తున్న సంగతి పాఠకులకు తెలుసు. పోస్టాఫీసు యం.ఐ.ఎస్ / ఆర్.డి లపై వచ్చిన నగదు మొత్తం రూ. 6,10,298/– మరియు ఐ.ఒ.బి. ఫ్లెక్సీ ఫిక్స్‌డ్ డిపాజిట్ జమలు మొత్తం రు. 2,38,109/– కలిపి రు. 8,48,407/–గా వున్నాయి.

**3.** శ్రీ దశిక మెహెర్‌బాబా, అమెరికా, అనివార్యకారణాల వల్ల ప్రతి ఏడాది మాదిరిగా ప్రింటింగ్ ఖర్చులు ఇవ్వలేనని తెలిపారు. ప్రస్తుతానికి జీవిత సభ్యత్వ చెల్లింపులపై వచ్చిన వడ్డీని వినియోగించవల్సిందిగా ఆయన సూచించినారు.

**4.** ఈ ఏడాది ప్రింటింగ్ తదితర ఖర్చుల రూపేణా రూ. 42,135/– చెల్లించవల్సి వుంది. కావున, పైన పేర్కొన్న మొత్తం రు. 8,48,407/– నుండి, చెల్లించవల్సిన ఖర్చులు నిమిత్తం రూ. 42,135/– చెల్లించి, రూ. 8 లక్షల నగదును తిరుమలగిరి, పోస్టాఫీస్ టైం డిపాజిట్ స్కీంలో, 5 సంవత్సరాలకుగాను జాయింట్ అకౌంట్ నంబరు 3201358895లో జమచేయడమైంది. ఇందుకుగాను ఏడాదికి రమారమిన రూ. 70వేలు రాగలవని అంచనా. కాగా, మిగిలిన నగదు రూ. 5,272/– ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు, సైనికపురిలో వున్న ఫ్లెక్సీ ఫిక్స్‌డ్ డిపాజిట్ అకౌంట్ నంబరు 29152లో నిల్వవుంచడమైంది. **5.** పాఠకులు ఈ అంశంపై తమ అభిప్రాయాలు, అభ్యంతరాలు ఏమైనావుంటే 2016 మే 5లోగా తెలియజేయగలరు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై వస్తున్న వడ్డీని తొలిసారిగా వినియోగించడమైనదని పాఠకులు గమనించగలరు.

***



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

**ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ**

మెహెరుడు పరిష్యా యాత్ర దిగ్విజయంగా ముగించిన సంగతి పాఠకులకి తెలుసు.
పరిష్యా నుంచి రైల్లో బాబావారు తిరిగివచ్చారు.
ఆ రైలు ప్రయాణం ఎలా సాధ్యమయిందీ పాఠకులకి తెలుసు.
అవతారుడై మన మధ్య వున్న పరబ్రహ్మ పరమాత్ముడికి కూడా రైలు ప్రయాణం కష్టాలు తప్పలేదా అని ముక్కున వేలు వేసుకోవచ్చు ఎవరయినా.
ఎందుకంటే, మీలాగా, నాలాగా, మనలాగా బాబావారు కూడా రైలు ఎక్కలేకపోయారు.
బండి నడుస్తోంది. ఇహ లాభం లేదనుకొని బాబావారిని కిటికీ నుంచి లోపలికి త్రోశాడు ధృడకాయుడైన మండలివారొకరు.
అలా ఎందుకు చేయాల్సివచ్చింది, బాబావారి కోసం రైలు ఆపలేకపోయారా, కనీసం, చెయిన్ లాగితే బండి ఆగేది కాదా, ఫ్లాట్ ఫారంపైనే ఇంకా బండి వుంది కదా, ఇవన్నీ మీకూ, నాకూ వచ్చే ప్రశ్నలు. ఇవన్నీ శేష ప్రశ్నలు.
ఎందుకంటే, మెహెరీయంలో అంతుచిక్కని సంఘటనలు, శేష ప్రశ్నలు ఎన్నో ఎన్నెన్నో.
బహుశా ఆయా సందర్భాలని బాబావారే స్వయంగా సృష్టించారని అనుకొంటే, చిక్కుముడి కొంత వరకు విడుతుంది.
సందేశం కానీ, శిక్షణ కానీ ఇవ్వను అంటూనే
తమ దగ్గరకి చేరినవారిని సంస్కార బంధనాల నుంచి విముక్తి చేశారనుకొంటే
మనకి కొంత కనువిప్పు కలుగుతుంది.
మతం వద్దు, గితం వద్దు, మాయా మర్మం వద్దు, అల్లా నీ పిల్లల మేమల్లా
అన్న కవివాక్కుని అక్షర సత్యంగా నిరూపించాడు షెరియార్జీ సుతుడు.
సందర్భం వచ్చిన ప్రతిసారీ చెప్పినది ఒక్కటే.
యాంత్రికంగా చేసే పూజలు ఫలితాన్ని ఇవ్వవు.
మొక్కుబడి కోసం చేయకండి, ఏ పని చేసినా మనస్సు పెట్టి నామస్మరణ చేయండి.
నా కొంగు పట్టుకోండి అని చెప్పారు.
ఈ సంగతిని ఇప్పుడు ఎందుకు ప్రస్తావించాల్సి వచ్చిందీ అంటే,

మెహెరీయుని చరిత్ర చదువుతూ,
మెహెరుని ఉవాచ మరచిపోవద్దని గుర్తుచేయడానికే.
ప్రేమమూర్తి శారీరకంగా పడిన కష్టాలు
మానవోద్ధరణ కోసమేనని గుర్తుచేసుకోవడానికే.
సరే మళ్ళీ మనం మెహెరీశంలోకి వస్తే,
పరిష్యా నుంచి తొలి మజలీ లాహోర్.
అక్కడి నుంచి రైలులో నాసిక్ ఎకాయెకి వచ్చారు.
నాసిక్ ప్లాట్‌ఫారంపై రైలు నవంబరు 16న ఆగింది.
నావల్ తలాతి, పెద్ద ఆదీ బాబావారికి స్వాగతం పలికారు.
మెహెరాబాద్ విశేషాలు చెప్పారు.
రష్యన్ సాధువు క్రిస్టియన్ లీక్ మరణవార్తని బాబావారి చెవిన వేశారు.
టోకా ఆశ్రమ సమయంలో బాబావారిని సందర్శించిన మహానుభావుడు అతడు.
బాబావారినే తన ఏసు ప్రభువుగా స్వీకరించాడు.
బాబావారి అనుమతి తీసుకొని దేశాటనకి బయలుదేరాడు.
ప్రభువు పిలుపు వినిపించినట్లుంది అక్టోబరు 16న నగర్‌కి తిరిగివచ్చాడు.
అక్బర్ ప్రెస్‌లో సాథేల ఇంట దిగాడు.
ఇక్కడ వద్దు, మెహెరాబాద్‌కి వెడదమన్నారు స్థానిక హితోభిలాషులు.
సరేనన్నాడు లీక్. అలా రెండు రోజుల తర్వాత, మెహెరాబాద్‌లో తిరిగి అడుగుపెట్టాడు.
ప్రభువు ఎక్కడో దూరంగా వుంటేనేం,
మెహెరుని పాద ధూళితో పునీతమైన పుణ్యక్షేత్రం.
మెహెర్ భగవానుని సమాధి నెలకొన్న దివ్యధామం మెహెరాబాద్ అనుకొన్నాడు.
సరైన నిద్ర, తిండి లేకపోవడంతో బక్కచిక్కిపోయాడు.
చూసినోళ్ళకి, అయ్యో, ఇతగాడు ఎక్కువ కాలం బ్రతకడు అనిపించింది.
మీ అనుమానం నిజమే.
నాకు బ్రతకాలని లేదు, నా ప్రభువు పిలుస్తున్నాడు, నేవెళ్ళిపోతున్నా అంటూ
అక్టోబరు 29వ తేదీ సాయంత్రం 5 గం.15 నిముషాలకి రష్యన్ సాధువు
శాశ్వత నిద్రలోకి జారుకొన్నారు.
అహమ్మద్‌నగర్ క్రైస్తవ స్మశానవాటికలో ప్రార్థివ శరీరాన్ని ఖననం చేశారు ఆ మర్నాడు.
బాబావారి కోసం నాసిక్‌లో ఓ ఇల్లు అద్దెకు తీసుకున్నారు.
ఇంటిపేరు గ్యాస్ మంజిల్.
స్త్రీ మండలి, రుస్తుం కుటుంబం బాబావారి చుట్టూ చేరుతున్నారు రోజూ.
ప్రభువు తమ పరిష్యా యాత్ర విశేషాలని చెప్తుంటే వింటున్నారు.

ఆది అవతారుడు వెలసిన నేలకి ఆధునికావతారుడు వెళ్ళటం ఓ విశేషం.
అక్కడి ప్రజల స్పందన ప్రభువు నోట వినగలగటం ఓ మహద్భాగ్యం.
ఎంతో పుణ్యం చేసుకొన్నవారికే దొరుకుతుందీ వరం.
స్త్రీ మండలివారు అదృష్టవంతులని చెప్పడానికి ఇంతకంటే మరో ఉదాహరణ అక్కర్లేదు.
యెజ్ద్ నగరంలో బాబావారి దర్శనానికి జనం పడిన తహతహ వింటుంటే
కళ్ళ నీళ్ళు తిరిగాయి శ్రోతలకి. బాబావారు నాసిక్ వాపసు వచ్చారన్న వార్త నలుగురికీ
తెలిసింది. ప్రభువు దర్శనం కోసం ప్రేమకోటి తరలి వచ్చింది.
కాకాబారియా, రమ్జూ, ఘనీ, దస్తూర్, నౌసేర్వాన్ సాథా,
ఇలా ఎందరో వస్తున్నారు రోజూ. మెహెరీశ్వరుని దర్శించి తరిస్తున్నారు.
ప్రభు నామ వ్యాప్తికి మన వంతు ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నారు.
బాబావారి తమ్ముడు జాల్ కూడా నాసిక్ వచ్చాడు.
పరిష్యా యాత్ర మధ్యలోనే జాల్‌ని ఇండియాకి బాబావారు పంపేశారు.
ఈ సంగతి పాఠకులకి గుర్తుంది.
అగ్రజుని దర్శించిన సోదరుడు తప్పుచేసి వుంటే క్షమించమని మనస్సులోనే ప్రార్థించాడు.
మెహెరాబాద్‌లో వుంటున్న మండలివారిని అక్కడెందుకు ఇక్కడికి రండి,
నాసిక్‌లో వుండండి అన్నారు ప్రభువు.
అందరూ వచ్చేస్తే ఎలా?
అయితే బొమ్మన్ కుటుంబం మెహెరాబాద్‌లో వుంటుంది.
మిగిలినవారు నాసిక్ రండి అన్నారు మెహెరుడు.
నవంబరు 17వ తేదీ ఆదివారమయింది.
నాసిక్ శివార్లలోని తపోవన్‌కి వెడదామన్నారు బాబా.
తపో అంటే తపస్సు, వన్ అంటే అడవి.
తపస్సుకు అనువైన అటవీ ప్రాంతం అది.
ఎందరో మహానుభావులు అక్కడ తపస్సు చేశారు.
మరెందరో భగవన్నామస్మరణ చేస్తూ ఉపవాస దీక్ష పట్టారు.
గుల్మాయి, రుస్తుం, విష్ణు, పాద్రీ, ఛగన్, దస్తూర్, పెద్ద అదీ బాబా వెంట
తపోవన్‌కి వెళ్ళారు. బాబావారి తమ్ముడు జాల్ కూడా బాబావారి వెంట కదిలాడు.
పచ్చటి చెట్ల మధ్య నడుస్తూ బాబావారు తమ దైవీ కార్యక్రమం గురించి ప్రస్తావించారు.
కొంతకాలం అన్ని బాధ్యతలకి దూరంగా వుండాలని వుంది.
ఇది నా విశ్వకార్యక్రమానికి అవసరం అన్నారు.
లావాదేవీలకి ఆమడదూరంలో వుండాలని వుంది కొంతకాలం అన్నారు.
ఈ తమ బాధ్యతని ఎవరైనా తీసుకొంటే తన పనికి సహాయకారిగా వుంటుందన్నారు.

రుస్తుం వెంటనే స్పందించాడు.
అతగాడు ఈ మధ్యనే సరోష్ మోటర్ వర్క్స్ బ్రాంచిని నాసిక్‌లో తెరిచాడు.
పురుష మండలికి వర్క్‌షాపులో పని ఇస్తానన్నాడు.
శుభం అన్నారు బాబా.
ప్రేమాశ్రమం పిల్లల్ని కూడా చేర్చుకోమన్నారు.
కారు రిపేర్లు వాళ్ళకి నేర్పు అన్నారు.
రుస్తుం తలాడించాడు. మీ ఇచ్ఛ ప్రకారం చేస్తానన్నాడు.
ప్రభువు సంతోషించాడు. నవంబరు 17 రాత్రి బాబావారు ఎవర్నీ
సరిగ్గా నిద్ర పోనీలేదు. అందుకని 18వ తేదీన అంటే,
ఆ మర్నాడు అందరికీ ఎప్పుడు ఓ కునుకు తీద్దామా అని వుంది.
అయితే బాబావారు ఏమన్నారో తెలుసా, 'నిద్రపోయారంటే జాగ్రత్త!
కునికిపాట్లు పడుతూ ఎవరు కనిపించినా చెవిలో నీళ్ళు పోస్తాను" అన్నారు.
బాబావారు అన్నంత పనీ చేస్తారని భయం పట్టుకుంది.
అయితే ఏంచేస్తారు, అర్భక ప్రాణులు కదా మధ్యాహ్నం భోజనం చేశారో లేదో
నిద్ర ఆపుకోలేకపోయారు. ఓ మూలకి వెళ్ళి నడుం వాల్చారు.
మూలకి పడుకుంటే బాబావారికి కనబడమనుకొన్నారేమో వాళ్ళు.
ఏది ఏమయితేనేం, ప్రభువు కళ్ళు కప్పడం మీ తరమా అంటూ,
వాళ్ళున్న చోటుకి చడీ చప్పుడు లేకుండా వెళ్ళారు బాబా.
చెవిలో చెమ్చాడు నీళ్ళు పోశారు.
వాళ్ళు లేచి కూర్చొన్నారు కళ్ళు నులుముకొంటూ.
అప్పుడు బాబావారు ఏమన్నారో తెలుసా?
మంచి సమయం వుంటుంది, చెడ్డ సమయం వుంటుంది.
మంచి రోజులయినా, చెడ్డ రోజులయినా నా కొంగు పట్టుకొన్న వాళ్ళకి అపజయం
వుండదు. వాళ్ళకి విజయం తథ్యం ఎప్పుడూ అన్నారు.
మెహెరాబాద్‌లో ఉంటున్నవాళ్ళందర్నీ నాసిక్ పిలిపిస్తున్నానన్నారు.
చాలామంది రుస్తుం వర్క్‌షాప్‌లో పనిచేయాలి అన్నారు.
నువ్వేమంటావ్ అని ఛగన్‌ని అడిగారు.
బాబావారి ప్లాన్ ఛగన్ గారికి నచ్చలేదు.
నేను మెహెరునితో వుండాలని వచ్చాను తప్ప,
రుస్తుం వర్క్‌షాపులో పని చేయడానికి రాలేదు.
ఇదేమి చోద్యం నేనెందుకు రుస్తుం దగ్గర పనిచేయాలి? అనుకొన్నాడు.
మనస్సులో మాట చెప్పాడు.

అదీ బాబావారు నీవేమి అంటావ్ అని అడగగానే తడుముకోకుండా చెప్పాడు.
మీకంత కష్టంగా వుంటే చెప్పండి బాబా!
నా దారి నే చూసుకొంటాను. మీ దగ్గర వుందామని వచ్చాను.
మీకు ఇష్టం లేకపోతే వెళ్ళిపోతాను అన్నాడు.
కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి. మనస్సులో బాధ తొంగి చూస్తోంది.
గొంతు బొంగురు పోతోంది దు:ఖంతో.
బాబావారికి ఛగన్ మనస్సు తెలియకపోతే కదా!
అరే! ఎందుకు కంటతడి పెడ్తున్నావ్?
నిన్ను వెళ్ళిపొమ్మని నేను అనలేదు కదా! అన్నారు.
రుస్తుం గ్యారేజీలో పనిచేయి.
ఇది నా ఆజ్ఞ. నా ఆదేశం పాటిస్తే, నా దగ్గరున్నట్లే అన్నారు.
రుస్తుం గ్యారేజీలో పనిచేస్తే, బాబావారి దగ్గర వున్నట్లు ఎలా అవుతుంది?
ఛగన్ బుర్రగోక్కున్నాడు. బాబావారి ఆంతర్యం బోధపడలేదు.
బాబావారి సమక్షంలో వుండటం – రుస్తుం గ్యారేజీలో పనిచేయడం,
ఒకటి ఎలా అవుతాయి. అందుకనే మనస్సులో మాట నిస్సంకోచంగా చెప్పాడు.
నాకు మీ దగ్గరే వుండాలని వుందన్నాడు.
మీ సమక్షంలో వుంటేనే నాకు తృప్తి, సంతృప్తి అన్నాడు.
బాబావారు అతని మాటని కొట్టేశారు.
నీ ధోరణి బాగాలేదు. నా మాటే చెల్లాలనుకోవడం మంచిదికాదు.
ఇటువంటి దృక్పథంతో తమ వద్ద వుండటం దండగ అని తేల్చి చెప్పారు.
తమ మాట శిరసావహించాలి అన్నారు.
తమ మాట వినకపోతే ఏమవుతుందో శెలవిచ్చారు.
నువ్వు నా దగ్గరనే ప్రక్కనే కూర్చొని వుండవచ్చు.
కానీ నా మాట శిరసావహించకపోతే, నువ్వు నాకు దగ్గర రావు,
రాలేవు అని నిర్మొహమాటంగా చెప్పారు.
నేను చెప్పినట్లు నడుచుకోకపోతే,
నువ్వు నాకు ఎంతో చాలా దూరంగా వున్నట్లే అని స్పష్టం చేశారు.
ఛగన్‌కి బుర్ర తిరిగింది. ఇప్పుడే వస్తానంటూ బయటకి వెళ్ళాడు.
అటూ ఇటూ పచార్లు చేశాడు. బుర్రకి పనిచెప్పాడు.
మనస్సుని తట్టిలేపాడు. కర్తవ్యం స్ఫురించింది.
గిర్రున బాబావారి సమక్షానికి వచ్చాడు.
తప్పయి పోయింది క్షమించు బాబా అన్నాడు.

అయితే గుంజీలు తియ్యమన్నాడు ప్రభువు.
మహదానందంగా గుంజీలు తీస్తానన్నాడు.
ఆ! ఏదో అంటున్నాడు కానీ, నిజంగా గుంజీలు తీస్తాడా ఏమన్నానా
అనుకొన్నారు అందరూ.
నలుగురి ముందూ గుంజీలు తీయాలంటే అందరికీ సాధ్యం కాదు.
ప్రభువుపై అచంచల విశ్వాసం వుండాలి.
'నీవే తప్ప అన్యధా శరణం నాస్తి' అన్న మనోస్థయిర్యం కావాలి.
పుణే వాసి ప్రతాప్ అహిర్‌ని బాబావారు ఒకసారి బట్టలు విప్పేస్తావా అన్నారు.
తన మధుర గానంతో ప్రభువు మనస్సు దోచుకున్న ప్రతాప్
కూర్చున్నచోట లేచి నిలబడ్డాడు.
అందరి దృష్టీ అతనిపైనే వుంది. ఏం చేస్తాడా అనుకొంటున్నారు.
ప్రతాప్ అహిర్ అదేమీ పట్టించుకోలేదు సరికదా
ప్రభువు ఆజ్ఞ శిరసావహిస్తున్నానన్నాడు.
షర్టు విప్పేశాడు. పాంటు బెల్టు తీస్తున్నాడు.
చాలు! ఇక వద్దు! అంటూ బాబావారు వారించారు ప్రతాప్‌ని.
అదీ ప్రభువాజ్ఞని శిరసావహించడమంటే. అదీ ప్రభు భక్తి.
అలనాటి మన ఛగన్ గారు కూడా ప్రభు భక్తిలో ఏమీ తీసిపోలేదు.
రెండు చెవులూ పట్టుకొని, తప్పయింది
మళ్ళీ తప్పుచేయను బాబా అంటూ గుంజీలు తీశాడు.
ఐదు గుంజీలు తీశాడు. ఇహ చాలు అన్నారు ప్రభువు.
క్షమించాను. నువ్వంటే నాకు ఇష్టం అన్నారు మెహెరీశుడు.
మహదానందపడ్డాడు ఛగన్ గారు.
నవంబర్ 20వ తేదీన ఓ గమ్మత్తు జరిగింది.
ఆ సంఘటన వింటుంటే నవ్వు వస్తుంది ఎవరికయినా.
ఎప్పటిలానే బాబావారు వ్యాహ్యాళికి బయలుదేరారు.
మండలివారు వెనక నడుస్తున్నారు. బాబావారిది పొడవాటి జుట్టు.
భుజాల క్రిందికి దిగింది. తెల్లని సాద్రాలో దగదగా మెరిసిపోతున్నారు.
మండలివారు అందరూ ఒక కులం, ఒక జాతివాళ్ళు కాదు.
కొందరు పార్శీలు, కొందరు మహమ్మదీయులు.
ఒకరిద్దరు క్రైస్తవులు, మరికొందరు హిందువులు.
మరి వీళ్ళ వేష, భాషలు ఒకలా వుండమంటే వుండవు కదా.
ఎవరి సంప్రదాయం ప్రకారం వాళ్ళు బట్టలు వేసుకొన్నారు.

అంటే కొందరు పైజమా లాల్చీ వేసుకుంటే,
కొందరు సూటు బూటు వేసుకున్నారు. పొడుగు చేతులు చొక్కా వేసుకొన్నారు.
మరి వీరందరి షర్టులూ పాంట్లు, ధోవతిలు రకరకాల రంగుల్లో పసుపు, ఎరుపు,
ఆకుపచ్చ, ఇలా రకరకాల రంగుల్లో కొట్టవచ్చినట్లున్నాయి.
ఎవరబ్బా! వీరంతా అని నాసిక్ వాసులు ఆశ్చర్యపడ్డారట.
బహుశా ఆ స్పురద్రూపి గొప్ప యాక్టరు అయివుంటాడు,
మిగిలినవారంతా సహ నటులు అయివుంటారనుకున్నాడు ఓ ప్రబుద్ధుడు.
అందరూ తలాడించారు. చూడబోతే నాటకాల వాళ్ళలా వున్నారు అన్నారు.
ఎక్కడ వేస్తున్నారు నాటకం కనుక్కో కూడదా అన్నారొకరు.
వాళ్ళ వెనకాల పరిగెత్తడం నా వల్ల కాదు బాబు అన్నారు ఇంకొకరు.
ఎక్కడో అక్కడ వేస్తారు నాటకం డప్పు కొట్టకపోరు,
అప్పుడు వెడదాం చూడ్డానికి అన్నారు మరికొందరు.
పాపం వాళ్ళకి ఏం తెలుసు, జగన్నాటక సూత్రధారి తమ కళ్ళముందే నడుస్తూ
వెడుతున్నాడని. తెలిస్తే ఏం చేసేవారో? ఊహించలేం!!
అందుకే కదా మనది మాయా ప్రపంచం అయింది.
స్త్రీ మండలి గడప దాటి వెళ్ళడం లేదు. రోజూ రెండు గంటలు ధ్యానం చేస్తున్నారు.
బాబావారే చెప్పారు ధ్యానం చేయమని.
వాళ్ళు చేస్తున్నారు. బాబావారు ఇంకో పని పురమాయించారు.
ఆరంగాం పిల్లలు రుస్తుం వర్క్‌షాపులో పని చేస్తున్నారు కదా!
వాళ్ళకి భోజనం పంపండి ప్రతిరోజు అన్నారు. స్త్రీ మండలి సరేనంది.
ఇంతకీ స్త్రీ మండలి పేర్లు  చెప్పలేదు కదూ,
మెహెరా, నాజా, ఖుర్షేద్, సూనా, వాలూ నాసిక్‌లో వుంటున్నారు.
దీనా తలాతి, రమ్జూ సోదరి – అమీనా జాఫర్ కూడా
నాసిక్‌వాసులే ఇప్పుడు. వాళ్ళు కూడా తరచు స్త్రీ మండలి నివాసానికి వస్తున్నారు.
దీనా భర్త, నావల్ పిల్లలు కూడా నాసిక్‌లో వుంటున్నారు.
అలానే అమీనా భర్త అబ్దులా కూడా నాసిక్ వచ్చేశాడు.
ఇంతకీ స్త్రీ మండలి వుంటున్న ఇంటి పేరు తెలుసా?
పావురాయిల గూడు – ఆ ఇంటిపేరు.
ఎవరు పెట్టారో ఆ పేరు కానీ ఆ ఒక్క మాటలో వేదాంత సారం వుందనాలి.
మనిషి జీవితాన్ని గూడుతో పోలుస్తాడు ఓ కవి.
మనిషినే పావురంతో పోలుస్తాడు మరో కవి.
పయినించే ఓ చిలుకా అంటూ మనస్సులో మాట చెప్తాడు.

"తీరెను రోజులు నీకీ కొమ్మకు. పోమ్మా ఈ చోటు వదిలి.
ఎవరికి వారే ఏదో నాటికి ఎరుగము ఎటుకో ఈ బదిలీ"
అంటూ ఆత్మ ప్రస్థానాన్ని అలవోకగా వర్ణించాడు.
మూడు దినాల ముచ్చటయే ఈ లోకములో మన మజిలీ.
నిజాయితీగా ధర్మ ప్రధాన చనుమా, ధైర్యమే నీ తోడు అంటూ
ఓ తెలుగు కవి నాలుగు దశాబ్దాల క్రిందట ఓ పాట వ్రాశాడు.
కవి వాక్కు అక్షర సత్యమని స్త్రీ మండలి నిరూపించింది. బాబా బాటలో నడిచింది.
బాబావారి తల్లిదండ్రులు – షెరియార్జీ, షరీన్‌మాయి పూణేలోనే వుంటున్నారు.
తరుచు నాసిక్ వస్తున్నారు. చిరంజీవిని చూసి ఆనందిస్తున్నారు.
అప్పుడు మణి కూడా వస్తోంది వాళ్ళ వెంట. అన్న అంటే ఎంతో ఇష్టం.
అన్నని క్షణం కూడా వదిలి వుండాలని లేదు మణికి.
కానీ ఏంచేస్తుంది స్కూల్లో వేశారు. స్కూలికి రోజూ వెళ్ళాలి. చదువుకోవాలి.
బాబావారు మౌన విరమణ చేస్తున్నారని వింది ఆ రోజున.
మౌన విరమణ సమయంలో బాబావారి సమక్షంలో వుండాలనుకొంది.
ఆ మాటే అన్నకి ఉత్తరం వ్రాసింది. "అన్నా, నీ మాట మరచిపోకు" అంది.
ఏమిటో ఆ మాట గుర్తుచేసింది.
"బాబా! నువ్వు మౌనం విరమించేటప్పుడు నేను నీ దగ్గరే వుంటానన్నావు.
మరి ఇప్పుడు నీవేమో మౌన విరమణ చేయబోతున్నావట.
మాకు ఇప్పుడు శెలవలు లేవు. మా స్కూలుకి శెలవలు ఇచ్చి,
అమ్మ నన్ను నాసిక్ తీసకువచ్చే వరకు ఓపిక పట్టు.
నేను నీ దగ్గర వున్నప్పుడే మౌన విరమణ చేయి బాబా అంటూ
ఆ చిన్నారి చెల్లెలు అన్నని వేడుకుంది.
దేవాది దేవుడు అయినా, ఓ చెల్లికి అన్న.
చెల్లి కష్టపడ్డా, కంట తడి పెట్టినా ఏ అన్నకయినా మనస్సు చివుక్కు మంటుంది.
మెహెరావతారుడు మణికి వెంటనే కబురు పంపాడు
"చిట్టి తల్లీ! నీ మాట కాదంటానా" అన్నాడు.
నీకు శెలవలు ఇచ్చి నాసిక్ వచ్చే వరకూ వాయిదా వేస్తున్నా
నా మౌన వివరణ అని భరోసా పలికారు.
దిగులు పడకు. శ్రద్ధగా చదువుకో.
అమ్మ చెప్పినట్లు చేయి అని హితవాక్యం చెప్పారు.
ఈ అన్న గారి కబురుని ఛాన్జీ గారు మణి చెవిన వేశారు.
ఆ చిన్నారి ఆనందంతో పొంగిపోయింది.

మా బాబాకి సాటిలేరు ఎవ్వరూ అంటూ గెంతులు వేసింది.
నావల్ తలాతి కూడా మకాం నాసిక్‌కి మార్చాడు అని చెప్పుకొన్నాము కదా.
పాద్రీ అతనితో వుంటున్నాడు. ఎందుకు అక్కడ వుంటున్నాడు అని అంటారా,
అది బాబా ఆజ్ఞ. "నావల్ వుండు", అన్నారు బాబా. సరేనన్నాడు అతగాడు.
నవంబరు 24న బాబావారు నావల్ తలాతీ ఇంటిని పావనం చేశారు.
తన ధర్మ సందేహం తీర్చమన్నాడతడు.
ఇంతకీ ఏమిటీ ధర్మ సందేహం అంటే,
ఆ మధ్య అతని ఇంటి ముందు కారు యాక్సిడెంట్ జరిగింది.
కారు ప్రమాదంలో ఎవరైనా మరణిస్తే వాళ్ళ ఆత్మకి ముక్తి లభిస్తుందా?
ఇదీ నావల్‌కి వచ్చిన సందేహం.
కారు ప్రమాదమే అక్కర్లేదు, ఏ ప్రమాదంలో చనిపోయినా సరే అది ఆకస్మిక మరణమే.
సహజ మరణం కాదు కదా. మరి అటువంటి వ్యక్తులు ఏమవుతారు?
వాళ్ళ ఆత్మలు త్రిశంకు స్వర్గంలో వుంటాయా?
దెయ్యాల మాదిరిగా తిరుగుతూ వుంటాయా?
ఇవన్నీ నావల్ తలాతీ ప్రశ్నలు. అనుమానాలు.
బాబావారు ఓ సృష్టి రహస్యం చెప్పారు.
పిల్లలు కొంతమంది పురిటిలోనే ఎందుకు చనిపోతారో,
ఇంకొందరు ఒకటి రెండు ఏళ్ళు మించి ఎందుకు బ్రతకరో పేర్కొన్నారు.
ఇంతకీ బాబావారు ఏమన్నారు అంటే,
ప్రతి వ్యక్తికీ ఇదిగో ఇంతకాలం బ్రతకాలని వ్రాసివుంటుంది.
మరి ఆ గడువు లోపలే ఏదో ప్రమాదం పేరుచెప్పి చనిపోతే,
వెంటనే మళ్ళీ పుడ్తారు. కానీ ఎక్కువ కాలం బ్రతకరు.
అర్ధాంతరంగా ముగిసినా
జన్మలో ఇంకా ఎంత కాలం బ్రతకాలని వుందో అంతకాలం జీవిస్తారు.
ఒక ఏడాది బ్రతకవచ్చు. రెండేళ్ళు మూడేళ్ళు జీవించవచ్చు.
నాలుగు ఏళ్ళు, ఐదు ఏళ్ళు కూడా జీవించవచ్చు.
అంతా మిగిలిన ఆయుష్షును బట్టి వుంటుంది.
అలా ఆయుష్షు పూర్తిచేసుకొని ఈ జన్మకి గుడ్‌బై చెప్పి
కొత్త జన్మనెత్తుతారు ప్రమాదంలో మరణించిన వ్యక్తి అని
బాబావారు సాధకారికంగా వెల్లడించారు.
కొత్త జన్మ వాళ్ళ సంస్కారాలని బట్టి వుంటుందట.
సంస్కారాలు? ఎప్పటి సంస్కారాలు.

ప్రమాదం ముందు జీవితంలో సంస్కారాలా?
ఆయుష్షు పూర్తి చేసుకోవడానికి ఎత్తిన జన్మలో కల్గిన సంస్కారాలా?
ఇవి చిక్కు ప్రశ్నలు మీకు నాకు మనందరికీ.
అలనాటి నావల్ తలాతీకి మండలివారికీ కూడా. అందుకనే బాబావారు
ఈ చిక్కుముడి విప్పారు. అరటిపండు వలచి అరచేతిలో పెట్టినట్లు చావు పుట్టుకల గురించి వివరించారు. ఇంతకీ బాబావారు ఏమన్నారు అంటే, శేష జీవితం గడిపాక ఎత్తే కొత్త జన్మ, ప్రమాదానికి ముందున్న సంస్కారాలని బట్టి వుంటుందన్నారు.
ఇంకోమాట శెలవిచ్చారు. ప్రమాదం తర్వాత మళ్ళీ పుట్టినా జీవిత ప్రస్థానం గతి దిశ మారదు అన్నారు. శేష జీవితం అంటే మిగిలిన ఆయుష్షు ఎంత వుందో అంత కాలం మాత్రమే జీవిస్తారు. ఇందుకనే కొంతమంది పిల్లలు పుట్టిన కొద్దిరోజులకే పోతారు. ఇంకొందరు కొన్ని నెలలు బ్రతుకుతారు.
శేష జీవితం ఎక్కువ వున్నవాళ్ళే ఎక్కువ కాలం ఆయుష్షు పోసుకొంటారు.
ఆ గడువు తీరగానే వాళ్ళు కూడా అమ్మా నాన్నలని దు:ఖంలో పారేసి వెళ్ళిపోతారు.
కొత్త జన్మనెత్తుతారు అని బాబావారు వివరించారు.
పిల్లలకి పదేళ్ళు వచ్చేవరకు కొత్త సంస్కారాలు అంటవట ఈ మాటని
బాబావారే ఆవేళ నావల్ తలాతీ ఇంటిలో చెప్పారు.
పదేళ్ళు వచ్చేవరకు గత జన్మల సంస్కారాలే నడిపిస్తాయన్నారు.
ఓ పిల్లాడు హాయిగా ఆనందంగా కేరింతలు
కొడుతున్నాడు అన్నా, బ్రతుకు దుర్భరంగా వుందీ అన్నా అంతా గత జన్మ బంధనమేనని పేర్కొన్నారు. ఉపనయనం ప్రత్యేకతని వివరించారు. ఉపనయనం ఎందుకు అంటే, నాయనా, ఈవాల్టి నుంచి బాధ్యతగా నడుచుకో అని చెప్పడానికే అన్నారు.
జొరాష్ట్రియన్లు కూడా పిల్లలకి ఏడేళ్ళు నిండాక ఉపనయనం చేస్తారు. వాళ్ళు దీన్ని నవజ్యోత్ అంటారు. ఇటువంటి సంప్రదాయం, అటు క్రైస్తవుల్లో, ఇటు యూదుల్లో కూడా వుంది. మత మేదయినా పరమార్ధం ఒక్కటే. పిల్లవాడికి వాడి బాధ్యతలని గుర్తుచేసి, సరైన మార్గంలో నడవమని చెప్పడమేనని బాబావారు పేర్కొన్నారు.
ఉపనయనంతో మొదలవుతాయి సంస్కారాలు కూడా. ఇప్పటి వరకు గత జన్మలో సంపాదించిన సంస్కారాలు నడిపిస్తే, ఇహపై కొత్త సంస్కారాలు అంటుకొంటాయి.
ఉపనయనం పరమార్ధం. కానీ కాలగర్భంలో ఉపనయనం ఏదో మొక్కుబడిగా మారింది.
ఉపనయనం, నవజ్యోత్ పెద్ద అట్టహాసంగా చేస్తున్నారు ఈ రోజుల్లో చాలామంది.
డాబూ దర్పం ప్రదర్శిస్తున్నారు. అంతలో తమాషా, అర్ధం పర్ధం లేని తమాషా అని బాబావారు నాటికీ నేటికీ ఏనాటికీ వర్తించే పరమ సత్యమని చెప్పారు. **(సశేషం)**

# బాబా జన్మదినోత్సవాలు




అవతార్ మెహెర్‌బాబా 122వ జన్మదినోత్సవాన్ని 2016 ఫిబ్రవరి, 25న తెలుగునాట గల అన్ని బాబా సెంటర్లలో ఎంతో వైభవంగా జరుపుకున్నారు. మెహెర్‌బాబా మన మధ్యన వున్నట్లు పలు సెంటర్లలో ప్రేమికులు అనుభూతి చెందారు. మెహెర్‌బాబా తన జన్మదినోత్సవాన్ని స్థానికంగా గల ఆయా బాబా సెంటర్లలలోనే జరుపుకోవాలని కోరారు. ఆ మాదిరిగా ఆది నుండీ బాబా ప్రేమికులు ప్రతి ఏడాది ఫిబ్రవరి 25న బాబా జన్మదినోత్సవాల్ని ప్రతి బాబా సెంటర్‌లో కడు వైభవంగా నిర్వహిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో నూరుకు పైగా వున్న బాబా సెంటర్ల కార్యనిర్వాహక సభ్యులు బాబావారి జన్మదినోత్సవ వేడుకల్ని పండుగ వాతావరణంలో జరుపుకున్న తీరుని తెలియజేసేలా వీడియో చిత్రీకరణలు, ఫోటోలు పంపారు. వాట్సప్, ఇ-మెయిల్స్‌లలో బద్రపరిచారు. తమ తండ్రి, అవతారుడి పుట్టిన రోజుని మాటలకందనంత వేడుకగా జరుపుకున్నామని పలువురు తెలిపారు. ఫిబ్రవరి 25న తెల్లవారుఝూమున 4 గంటలకే బాబా ప్రేమికులు స్థానిక బాబా సెంటర్లకు చేరుకున్నారు. బాబావారి జనన కాల సమయం తెల్లవారుఝూమున 5 గంటలు. సరిగ్గా 5 గంటలకు బాబావారికి ఆరతి పట్టారు. బిగ్గరగా ప్రార్ధనలు చేశారు. అనంతరం కొన్ని సెంటర్లవారు కేక్ కట్ చేయించారు. గోదావరిఖని బాబా సెంటర్‌వారు శ్రీ రామ్మోహన్ నేతృత్వంలో బాబావారిని 'ఊయలలో' వుంచి సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆ రోజు పొడుగూతా ప్రతి బాబా సెంటర్‌లో అనేక సాంస్కృతిక, సేవా కార్యక్రమాలతో క్షణం ఊపిరి సలపనంత బిజీగా పలు కార్యక్రమాలు నిర్వహించారని సమాచార భోగట్టా. రాష్ట్రంలోని ఆయా సెంటర్లవారీగా ఈ వివరాలు తెలుసుకుందాం.

## శ్రీకాకుళం

శ్రీకాకుళం పట్టణంలోని బాబా సెంటర్‌లో బాబా జన్మదినం రోజున అనేక సేవాకార్యక్రమాలు ఏర్పాటుచేశామని కార్యదర్శి శ్రీ పివి రంగ ప్రసాద్ తెలిపారు. పేదలకు అన్న, వస్త్ర దానం చేశామన్నారు. మగవారికి పంచె, కండువ, ఆడవారికి చీర, రవిక అందజేశామన్నారు. ఆనాడు 12 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించి, కళ్ళద్దాలు అందజేశామన్నారు. స్థానికంగా గల బాబా స్కూలులోని పిల్లలకు స్కూలు బ్యాగులు తదితర ఉపయోగపడే వస్తువులు అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ, ప్రభుత్వ చెవిటి మూగ పాఠశాల విద్యార్థులకు, మానసిక వికలాంగ విద్యార్థులకు, అలాగే అనాధ, వృద్ధాశ్రమవాసులకు ఫిబ్రవరి 25న బాబా ప్రసాదంగా పండ్లు, భోజనాలు ఏర్పాటు చేసినట్లు శ్రీ రంగ ప్రసాద్ తెలిపారు. ముందుగా, శ్రీమతి ప్రభావతి రంగ ప్రసాద్ బాబావారి సప్తవర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జన్మదిన వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు.

**రాజాం సెంటర్**

కేంద్ర అధ్యక్షురాలు, శ్రీమతి కొత్తా భాగ్యలక్ష్మి బర్త్‌డే కేక్ కట్ చేశారు. డాక్టర్ పి.యల్.యన్. రాజు సప్తవర్ణపతాకాన్ని అవిష్కరించారని, ముందుగా నగర సంకీర్తన నిర్వహించామని కార్యదర్శి శ్రీ పివి రమణమూర్తి తెలిపారు. **జి.సింగడాం** బాబా సెంటర్‌లో జన్మదినోత్సవాలను కడు వైభవంగా జరుపుకున్నామని అధ్యక్షులు డిఆర్‌కె గోపాలరావు ఒక లేఖలో తెలిపారు. సేవాకార్యక్రమాల్లో భాగంగా 60 మంది బాలబాలికలకు పలకలు, పెన్సిల్స్, పుస్తకములు అందేజేశామన్నారు. అలాగే శ్రీకాకుళం జిల్లాలోని ఇప్పిలిపేట, కాశీబుగ్గ, పాలకొండ, పోతాయవలస, తదితర సెంటర్లనుండి నేరుగా సమాచారం అందలేదు కానీ, ఆయా సెంటర్లలో బాబా జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయని శ్రీ రంగ ప్రసాద్ తెలిపారు.

**విజయనగరం జిల్లా** విజయనగరం బాబా సెంటర్‌లో తెల్లవారుఝామున 5 గంటలకు బాబావారికి ప్రార్థనలు ఆరతి ఇచ్చామని, అనంతరం నగర సంకీర్తన నిర్వహించామని కార్యదర్శి శ్రీ కె.వి.రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించామని చెబుతూ ప్రేమ సమాజం స్థానికంగా గల వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్, పండ్లు అందజేశారు. అలాగే మూగ చెవిటి విద్యార్థులకు అవసరమైన ఆట వస్తువులు నోట్ పుస్తకాలు, పెన్సిల్స్ అందజేశామని రమణమూర్తి తెలిపారు. అలాగే విజయనగరం జిల్లాలో గల సుమారు 12 సెంటర్లు- బొబ్బిలి, సాలూరు, పార్వతీపురం, పూచికపేట, కొత్తవలస, నెల్లిమర్ల, జి.యల్.పురం, కొమరాడ, గరివిడి, శిఖబడి తదితర సెంటర్లలో బాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారని బాబా ప్రేమికులు శ్రీ కొల్లి రామారావు తెలిపారు.

**విశాఖపట్నంలో** బాబా జన్మదిన వేడుకలు ఫిబ్రవరి 4 నుండి 25 వరకూ ప్రతి బాబా ప్రేమికుని ఇంటిలో నిర్వహించామని కార్యదర్శి శ్రీ టి ఏ నారాయణ ఒక ప్రకటనలో

తెలిపారు. ఫిబ్రవరి 25 బాబా కేంద్రంలో, అలాగే ఆ రోజు సాయంత్రం ఆర్ కె బీచ్ దగ్గర్లోని ఆడిటోరియంలో బాబా సందేశాలపై ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులు 77 మందికి స్కాలర్‌షిప్పులు అందజేశామన్నారు. ఫిబ్రవరి 28న ఆర్ కె బీచ్ ప్రాంగణంలో నిర్వహించిన నగర సంకీర్తన పలువుర్ని ఆకర్షించిందని శ్రీ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. కాగా విశాఖ జిల్లాలోని ఇతర గ్రామాలలో వున్న బాబా సెంటర్లలో నిర్వహించిన కార్యక్రమ వివరాల సమాచారం అందలేదు.

**ఏలూరు-పశ్చిమ గోదావరి జిల్లా** ఏలూరులో బాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని శ్రీ యు. బాపిరాజు తెలిపారు. ఫిబ్రవరి 25న సేవా కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించారు. వృద్ధాశ్రమంలో వుంటున్న పలువురు వృద్ధుల కోసం సత్సంగ్ నిర్వహించి, భోజనాలు ఏర్పాటు చేసినట్లు శ్రీ బాపిరాజు తెలిపారు. 122 మంది పేదలకు మగవారికి పంచె, కండువా, ఆడవారికి చీర, రవిక బాబావారి కానుకగా అందజేశామని శ్రీ బాపిరాజు తెలిపారు. స్థానిక ప్రభుత్వ వికలాంగుల పాఠశాల విద్యార్థులకు నిత్యావసరాలైన సబ్బులు, తదితర వస్తువులు అందజేశామన్నారు.అలాగే పశ్చిమ గోదావరి జిల్లాలోని నల్లజర్ల, తాడేపల్లిగూడెం సుబ్బారావుపేట, విజయరాయి, వీరమ్మగుంట, ఒట్లూరు, రామచంద్రాపురం, గోపాలపురం, కొవ్వూరు, తణుకు, జంగారెడ్డిగూడెం తదితర సెంటర్లలో కూడా బాబా జన్మదిన వేడుకలు కడు రమ్యంగా జరిగినట్లు సమాచార భోగట్టా. కాగా, తాడేపల్లిగూడెం, రామారావ్‌పేట సెంటర్‌లో శ్రీ బండారు పెద్దిరాజు, శ్రీమతి వెంకటలక్ష్మి దంపతులు బాబాని పుష్పమాలాంలకృతులు చేయగా, శీ బి.ఎస్. నారాయణ, శ్రీమతి వసుంధర దంపతులు ప్రథమంగా బాబాకి జన్మదిన క్యాండిల్స్ వెలిగించారని కేంద్ర అధ్యక్షులు డాక్టర్ వై. విజయసారథి ఒక ప్రకటనలో తెలిపారు.శ్రీ వి. కొండబాబా, శ్రీమతి సునీతలు బాబా బర్త్‌డే కేక్ కట్ చేశారు. శ్రీ ఉద్దగిరి సత్యనారాయణ బాబా సప్తవర్ణ పతాకావిష్కరణ చేశారు. శ్రీ గట్టిం మాణిక్యాలరావు గారి ఆధ్వర్యంలో బీదలకు అన్న, వస్త్ర దానం చేశారు. పట్టణ మున్సిపల్ చైర్మన్, శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా మెహెర్‌బాబావారి సందేశాలపై ప్రసంగించారు. వివిధ బాబా జన్మదిన వేడుకలలో బాబావారిచ్చిన సందేశములన్నీ సంకలన పరిచి డాక్టర్ వై. విజయసారథి చదివి వినిపించారు. సాయంత్రం 7 గంటలకు బాబా సందేశాలపై చలనచిత్ర ప్రదర్శన జరిగింది. పట్టణంలోని కొత్తవారు చాలా మంది ఈ ఫిల్మ్ ద్వారా మెహెర్‌బాబావారి దర్శనం చేసుకొని పులకించారని డాక్టర్ వై. విజయసారథి తెలిపారు.

**తూర్పు గోదావరి జిల్లా** లోని రాజమండ్రి బాబా సెంటర్‌లో బాబావారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపినట్లు స్థానిక బాబా ప్రేమికులు శ్రీ నారాయణరావు గారు, శ్రీ పియస్ఆర్ బోస్ తదితరులు తెలిపారు. స్థానికంగా గల ఒక ప్రేమికురాలు తాను

చనిపోతూ  పేదలకు అన్నదాన నిర్వహణ కోసం పదివేలు రూపాయలు అందజేశారని, ఆ మేరకు బాబా జన్మదినం సందర్భంగా బాబావారి ప్రసాదంగా సుమారు 800 మంది పేదలకు అన్నదానం నిర్వహించామని శ్రీ పియస్ ఆర్ బోస్ తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాలోని కాకినాడ, మండపేట, శ్రీరంగపట్టణం, జొన్నాడ, అమలాపురం, రాజోలు, మల్కిపురం, కోటికేశవరం, రామచంద్రాపురం, తదితర కేంద్రాలలో కూడా బాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారని సమాచారం అందింది.

**కృష్ణా జిల్లాలోని** విజయవాడ బాబా సెంటర్ తరపున విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న పిల్లల వార్డులో ఉపయోగించుకునేందుకు వీలుగా కొన్ని పరుపులు కొనుగోలు చేసి ఆసుపత్రి అధికారులకు విరాళంగా అందజేశామని కార్యదర్శి శ్రీ ఎన్. శర్మ, ఒక ప్రకటనలో తెలిపారు. మచిలీపట్నం, చల్లపల్లి, పెరికేడు, బాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**గుంటూరు జిల్లాలోని** ఆర్. ముప్పాళ్ళలో బాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని శ్రీ కాకుమాను రాధాకృష్ణ మూర్తి తెలిపారు.గుంటూరులో ఫిబ్రవరి 18 నుండి 29 వరకూ ప్రేమికుల ఇండ్లలో సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహించినటట్లు శ్రీ బిడి నరసింహారావు తెలిపారు.కాగా, పెదకాకాని, ముటుకూరు, నరసరావుపేట, పిడుగురాళ్ళ, అలాగే  నెల్లూరు, చిత్తూరు, కడప, కర్నూలు, సంగారెడ్డి, నల్గొండ, నిజామాబాద్, వర్ని, కామారెడ్డి, కంకల్, సిద్దిపేట, సిరిసిల్ల, రామాయంపేట, బొంగుళూరు, గోదావరిఖని, వరంగల్, నిర్మల్, మహబూబ్‌నగర్, తదితర పట్టణాలలో బాబావారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయని వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా సమాచారం అందింది. **ఖమ్మం** సెంటర్‌లో బాబా జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నట్లు శ్రీ ఆర్ .రామచంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక పోలియో సెంటర్‌లో, వృద్ధాశ్రమంలో, మానసిక వికలాంగులకు స్వీట్లు, పండ్లు పంచిపెట్టడమైంది. శ్రీ వి. శ్రీనివాస్(అమెరికా), ఆర్. రామచంద్రయ్య బాబా సందేశాలపై ప్రసంగించారు.

**కరీంనగర్‌లో** బాబా జన్మదిన వేడుకలు కడు రమ్యంగా, అత్యంత శోభాయమానంగా నిర్వహించామని, అనేకమంది బాబా ప్రేమికులు హాజరయ్యారని శ్రీ కిషన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని సాయినగర్ సెంటర్‌లో ఉచిత కంటి శిబిరం నిర్వహించి, 40 మందికి ఉచితంగా కంటి అద్దాలు ఇచ్చామని , కార్యదర్శి శ్రీ ఎన్. లక్ష్మీనరసింహారావు తెలిపారు.

**అనంతపురం జిల్లాలోని** అనంతపురంలో బాబా జన్మదినోత్సవాలను ఎంతో వేడుకగా నిర్వహించామని శ్రీ శంకు కృష్ణమూర్తి తెలిపారు. అలాగే, హిందూపురం నుండి శ్రీ రాం కుమార్ బాబా జన్మదినోత్సవాలను ఘనంగా నిర్వహించామని, హైదరాబాద్ నుండి శ్రీ మల్లిఖార్జునరావు, ఎడిటర్, బిలవడ్ బాబా ఆంగ్ల పత్రిక, హిందూపురంలో ఫిబ్రవరి 22 నుండి 29 వరకూ వుండి బాబావారి సత్య ప్రేమ సందేశాలపై ప్రసంగించారని తెలిపారు.

బాబా జన్మదినం రోజున స్థానిక వృద్ధాశ్రమవాసులకు వారు కోరిన నిత్యావసర వస్తువులు అందజేశామని, ఈ కార్యక్రమాల్లో శ్రీ శివప్రసాద్, శ్రీ చలపతి, పావగడ, శ్రీ కృష్ణమూర్తి, అనంతపురం, శ్రీ శశిధర్, ధర్మవరం పాల్గొన్నారని ఆయన తెలిపారు. అలాగే స్థానిక ప్రభుత్వ అంధ పాఠశాల విద్యార్థులకు బాబా జన్మదిన కేక్ కట్ చేయించి వారికి ఆ రోజున భోజనాలు ఏర్పాటు చేశామని శ్రీ రాం కుమార్ తెలిపారు. అనంతపురం జిల్లాలోని ధర్మవరం, కదిరి, అగళి తదితర సెంటర్లలో కూడా బాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు శ్రీ రాం కుమార్ తెలిపారు.

**మెదక్ జిల్లాలోని జోగిపేట** సెంటర్‌లో అవతారుని జన్మదినం భజనలు, నగరసంకీర్తలతో ఘనంగా జరుపుకున్నామని, కార్యదర్శి శ్రీ కె. వెంకటటేశ్వరరావు, జ్ఞానేశ్వర్ తెలిపారు.

**అదిలాబాద్ జిల్లాలోని వెంకట్రావ్‌పేటలో** బాబా జన్మదినోత్సవాలను సాంప్రదాయరీతిలో జరుపుకున్నామని శ్రీ తిప్పారి దమ్మయ్య, ప్రకాశరావులు తెలిపారు. వెంకట్రావ్‌పేటకు సమీపంలోని దౌడపల్లి గ్రామస్థుడైన రిటైర్డ్ హెడ్మాస్టారు శ్రీ లింగన్న సార్ స్థానిక పేద ప్రజానీకానికి బాబా ప్రేమకానుకగా సుమారు 500మందికి భోజనాలు ఏర్పాటు చేశారని శ్రీ ప్రకాశరావు తెలిపారు. అమరతిథి వేడుకల సందర్భంగా కూడా వెంకట్రావ్‌పేట గ్రామంలో అన్నదానం నిర్వహించామని, సుమారు మూడువేల మంది గ్రామస్తులు ఏర్పాటు చేసిన జనవరి 31 అమరతిథి వేడుకలలో పెద్దఎత్తున పాల్గొన్నారని శ్రీ ప్రకాశరావు తెలిపారు. మంచిర్యాల బాబా సెంటర్‌లో బాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని, బాబా ప్రేమికులు పెద్దఎత్తున హాజరయ్యారని శ్రీ బండవరపు రంగనాథస్వామి తెలిపారు.

**కర్నాటక రాష్ట్రంలోని** భైరమంగళలో అవతారుని జన్మదినోత్సవ వేడుకలు కడు రమణీయంగా జరిపామని, స్థానిక అంగన్‌వాడి పిల్లలు, 3 సంవత్సరాల నుండి ఆరేళ్ళ వయస్సు వరకు గల బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారని అధ్యక్షులు శ్రీ కె. సుబ్రహ్మణ్యం తెలిపారు. బెంగుళూరు, పావగడ బాబా కేంద్రాలలో బాబా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు సోషల్ మీడియా పోస్టు ద్వారా తెలియవచ్చింది.

**హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల్లో –** జూబ్లిహిల్సు, కోఠి సెంటర్‌లలో ఫిబ్రవరి 25, తెల్లవారుఝామున 4.45 గంటల నుండి నగర సంకీర్తన నిర్వహించారు. 4.55 నుండి ఐదునిముషాలు మౌనం పాటించారు. 5 గంటలకు అవతార్ మెహెర్‌బాబాకి జై జై అని 14సార్లు జయజయనాదాలు చేశారు. అనంతరం బాబా ప్రార్థనలు, ఆరతి ఇచ్చారు. 7.20 ని.లకు సప్తవర్ణ పతాకావిష్కరణ, ధుని ప్రజ్వలన చేపట్టారు. **నా కొంగును గట్టిగా పట్టుకోండని** బాబా తరచు చెప్పేవారు. ఈ అంశంపై కుమారి ధేరం రమ్య పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో ఆసక్తికరంగా వివరించింది. మెహెర్‌బాబా మండలి సభ్యుడైన శత్రుఘ్న కుమార్ బాబా పరిధిలోకి వచ్చిన వైనం తెలియచేస్తూ ప్రదర్శించిన నాటిక

రసవత్తరంగా వుంది. ఆ రోజు సాయంత్రం 6 నుండి 8.30 దాకా కోఠి సెంటర్ ప్రాంగణంలో దివ్యావతారుని కీర్తిస్తూ శ్రీమతి సుశీల, శ్రీమతి శైలజ, శ్రీ గోపి బృందం తదితరులు భజన గీతాలు ఆలాపించారు. చిన్నారి పిల్లలు నృత్యాలు, నాటికలు కడు రమ్యంగా వున్నాయి. దీనికి కొనసాగింపుగా ఫిబ్రవరి 26న సికింద్రాబాద్ సెంటర్‌వారు బి.ఎన్.ఆర్ గార్డెన్స్ ఆవరణలో శ్రీ పి.ఉమేష్ ఆధ్వర్యంలో బాబా జన్మదిన ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. అవతారునితో గ్రూప్ ఫోటో లఘు నాటికను, శ్రీమతి నోరి స్వర్ణ సూర్యనారాయణ దర్శకత్వంలో నిర్వహించారు. ఈ నాటికను ఆనాటి బాబావారి స్త్రీ మండలి అవతారుడి ఎదుట ప్రదర్శించారు. కడుపుబ్బ నవ్వించిన ఈ హాస్య నాటికను బాబా ఎంతగానో అభినందించారు. వ్యాస విస్తీర్ణం వల్ల ఆ నాటిక వివరాలను ఈ శీర్షికలో అందజేయలేకపోతున్నాం. ఐతే, వచ్చే నెల సంచికలో మెహెర్‌బాబా పాఠకులందరి కోసం ప్రత్యేకంగా ఆ నాటిక వివరాలు అందజేయనున్నాం. అదేమాదిరిగా, ఫిబ్రవరి 27న నగర శివార్లలోని మల్కాజ్‌గిరి సెంటర్ ప్రాంగణంలో సా. 5 గంటల నుండి 8 దాకా ప్రత్యేక జన్మదిన వేడుకలు శ్రీ కె. జగన్నాధరావు, శ్రీ పి.పి.హరి, శ్రీ ఆంజనేయులు, శ్రీ రాఘవ, శ్రీ వి.ఆర్.కె.శాస్త్రి తదితరుల ఆధ్వర్యంలో చాలా చక్కగా జరిగాయి. మల్కాజ్‌గిరి సెంటర్ ఆధ్వర్యంలో బీదలకు అన్నదానం నిర్వహించారు. బాబావారి జన్మదిన వేడుకలకు చివరాఖరిగా 8.02.2016 ఆదివారం కోఠి సెంటర్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 70 మంది యువత రక్తదానం చేశారు. రక్తదాతలందరికీ జైబాబాలు. జన్మదిన వేడుకలలో రమారమిన వందలాది, వేలాది మంది బాబా ప్రేమికులు పాల్గొన్నారు. ఐతే ఒక్కటి నిజం. ఇంకా తమ గడపదాటి బయటకురాని అజ్ఞాత బాబా ప్రేమికులు ఎందరో వున్నారు. వారందర్నీ బాబా కార్యక్రమాలలో పాల్గొనేలా ఆహ్వానించడం ప్రతి బాబా ప్రేమికుని బాధ్యతగా తీసుకోవాలి. బాబా కార్యక్రమ కార్య నిర్వహకులు ప్రత్యేకంగా ఈ విషయాన్ని ఆలోచించాలని, వారు తమ బాధ్యతగా, బాబావారి ఆనతిగా స్వీకరించాలని మనవి.

*****

# మొబైల్ ఫోన్ నంబర్లు

సమాచార యుగమిది. బాబా సమాచార విస్తీర్ణత కోసం, తెలుగునాటగల బాబా సెంటర్ నిర్వాహకులు ముఖ్యంగా అధ్యక్షులు, కార్యదర్శులు తమ మొబైల్ ఫోన్ నంబర్లు, ఇ-మెయిలు అడ్రస్సులు ఆయా జిల్లా బాబా సెంటర్ కార్యనిర్వాహకుల ద్వారా మా ఫోన్ నంబరు 995-995-3218కు లేదా హైదరాబాద్ బాబా ప్రేమికులు శ్రీ వి.ఆర్.కె.శాస్త్రి (98492 42284), శ్రీ కాగిత రామ్ (99481 28207) వీలున్నంత త్వరలో పంపవల్సిందిగా కోరుతున్నాం.

# వంద వసంతాల ప్రయాణం




**– బి. క్రిష్ణయ్య, సికింద్రాబాద్**

మెహెర్‌బాబా పూరీ, రాంచీ, కోల్‌కత్తా నగరాలలో పలుమార్లు సందర్శించారు. బాబా ఈ నగరాలను సందర్శించి నూరు సంవత్సరాలు నిండిన సందర్భంగా బాబా ప్రేమికులు సుమారు 150 మంది, 2016 ఫిబ్రవరి 11 నుండి 14 వరకూ ఈ నగరాలలో సందర్శించి ప్రత్యేక సహవాస్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ విషయం పాఠకులకు తెలుసు. తెలుగువారితోపాటు హమీర్‌పూర్, పూణే, అమరావతి, రూర్కీ, డెహ్రాడూన్ తదితర ప్రదేశాల నుండి రమారమిన 150 మంది ప్రేమికులు పాల్గొన్నారు. ముందుగా ఒరిస్సా రాష్ట్రంలో వున్న పూరీ పట్టణంలో, స్థానిక గోపీనాధ్ గౌడియా మఠంలో బాబా ప్రేమిక సహవాస్ ఫిబ్రవరి 11 తేదీన నిర్వహించారు. స్థానిక బాబా ప్రేమికులు శ్రీ కె.ఎస్. ప్రకాశరావు, శ్రీ నర్సింగ్ రావు, శ్రీ ఆర్.యం.రాజు తదితరులు కార్యక్రమ ఏర్పాట్లు చక్కగా చేశారు. తెల్లవారుఝామున 5.30 నుండి శ్రీ గోపీనాధ్ గౌడియా మఠం నుండి బాబా ప్రేమికులు ప్లే కార్డులు, సప్తవర్ణ పతాకాలు చేతపట్టి పూరీ పట్టణములో దాదాపు 7 కి.మీ. పరిధిలో నగర సంకీర్తన నిర్వహించారు. మెహెర్‌బాబా సమాచారంతో కూడిన కరపత్రాలు, ముఖ్యంగా స్థానిక ప్రజలు విరివిగా మాట్లాడే ఒరియా భాషలో పంచిపెట్టమైంది. పూరీ జగన్నాధస్వామి ఆలయ ముఖ ద్వారం గుండా అవతారుని నామస్మరణ చేస్తూ మా మెహెర్‌యాత్ర సాగింది. ఇది ఒక గొప్ప విశేషం. ఆ తర్వాత ఉ.10 గంటలకు సప్తవర్ణ పతాకావిష్కరణతో బాబా సహవాస్‌ను లాంఛనంగా ప్రారంభించడమైంది. మెహెర్‌బాబా పూరీ పట్టణంలో నిర్వహించిన మస్తుల కార్యక్రమం, అవతారుని జీవిత చరిత్రలో పూరీ పట్టణ విశిష్టతల గురించి లార్డ్ మెహెర్‌లో పొందుపరచిన సమాచారం ఆధారంగా శ్రీ పి.సి. నిగం, హమీర్‌పూర్ వివరించారు. బాబా పూరీలో తన పాదస్పర్శతో పూరీ పట్టణాన్ని,

జగన్నాథ ఆలయాన్ని పునీతం చేశారని శ్రీ బి. క్రిష్ణయ్య, హైదరాబాద్ అన్నారు. జగన్నాథ రథయాత్ర ప్రపంచ ప్రసిద్ధి కావడానికి ఇదొక గొప్ప ఉదాహరణ అని ఆయన అన్నారు. శ్రీ రాంచందర్ బృందం, రామాయంపేట, శ్రీ పండుగ రమణ, హైదరాబాద్ నుండి వచ్చిన రాంచంద్ర బృందం చక్కని బాబా భజన గీతాలు ఆలాపించారు. శ్రీమతి శివనాగేశ్వరి ప్రసాద్ పూరీ పట్టణంలో ఇచ్చిన బాబా సందేశాలపై ప్రసంగించారు. ఈ యాత్ర ప్రధాన నిర్వాహకులు డా॥ నరేంద్ర ప్రసాద్ నూరు సంవత్సరాల క్రితం అవతార్ మెహెర్‌బాబా పూరీ, రాంచీ, కలకత్తాలో నిర్వహించిన అవతార కార్యక్రమ విశేషాల గురించి వివరించారు. ఈ యాత్రలో హైదరాబాద్‌కు నుండి వచ్చిన శ్రీ సత్తయ్య, శ్రీ చంద్రమోహన్‌లు ఈ నాలుగు రోజుల యాత్రలో పాల్గొన్న ప్రతి ప్రేమికునికి అండగా వుండి తమవంతుగా తగిన సహాయ సహకారాలు అందజేశారు.

## రాంచీకి వెళ్ళాం

ఆ మర్నాడు పూరీ నుండి తపస్విని ఎక్స్‌ప్రెస్ రైలులో రాంచీకి వెళ్ళాం. అక్కడకు చేరుకోగానే ముందుగా జొహనా జలపాతం చూడటానికి నాలుగు బస్సులో ప్రయాణమయ్యాం. ఈ జలపాతము యొక్క విశిష్టత ఏమంటే, ఇక్కడ జలజలాపారుతున్న నీటిధారలాగా ఆనాడు జరుగుతున్న యుద్ధంలో టర్కీ దేశం ఓడిపోతుందని బాబా ముందుగా ప్రకటించారు. ఆనాడు మెహెర్‌బాబా ఈ ప్రాంతానికి తన స్త్రీ, పురుష మండలివారినందరినీ తనతోపాటు తీసుకెళ్ళారు. అలాగే, మెహెర్‌బాబా తన మండలివారినందరిని స్థానికంగా నడుస్తున్న ఒక సర్కస్ ప్రదర్శనకు తీసుకెళ్ళారు. గుర్రం సైకిల్ త్రొక్కుతున్న దృశ్యాన్ని మండలికి చూపిస్తూ, యుద్ధం తర్వాత టర్కీ దేశ సైన్యం గుర్రాలపై పరుగుపెడతారని బాబా జోస్యం చెప్పారు. రాంచీలో బాబా బసచేసిన గోల్‌కోఠి బంగళా ప్రాంతాన్ని మేం చూడలేక పోయాం. పురాతన భవనం కావడం, వాడుకలో లేకపోవడంతో ఆ బంగళాను ప్రభుత్వం కూల్చివేసిందని చెప్పారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో మెహెర్‌బాబా రాంచీలో బస చేశారు. రెండవ ప్రపంచ యుద్దం గురించి బాబా తన మండలివారితో ప్రస్తావిస్తూ ... "అతి ఘోరమైన పాపాత్ముడు కూడా ఆధ్యాత్మిక మార్గమాచరించి గొప్ప యోగి కావచ్చు. అతిక్రూరుడైన హిట్లర్‌లాంటి పాపాత్ముడు కూడా గొప్ప సన్యాసి కావచ్చు అని బాబా తన ప్రవచనంలో అన్నారు. "మతాలు నశించి పోవాలి. భగవంతుడు తప్పక వస్తాడు", అని అన్నారు. రాంచీ నగరంలో మెహెర్‌బాబా నిర్వహించిన మస్తుల కార్యక్రమం, మండలి సభ్యులతో బాబా నెరిపిన సంభాషణలు, ప్రవచనములు ఇత్యాది ఎంతో వివరంగా లార్డ్ మెహెర్, వాల్యూం 4, పేజి నంబరు 1860 నుండి 1872లలో

చాలా చక్కగా వివరించారు. బాబావారి రాంచీ పర్యటన విషయాలన్నింటినీ చక్కగా క్రోడీకరించి శ్రీ బి. క్రిష్ణయ్య తన సుదీర్ఘ ప్రసంగంలో వివరించారు.

రాంచీ నుండి కలకత్తాకు ఫిబ్రవరి 12, రాత్రి 9.30 సమయంలో బయలుదేరాం. కలకత్తాలో మాకు స్టేట్ యూత్ హాస్టల్‌లో బస ఏర్పాటు చేశారు. బాబా ప్రేమికులు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంలో ఉన్నతాధికారిగా పనిచేస్తున్న శ్రీ సంజయ్ థాదే, కలకత్తా మహానగరిలో బాబావారి ప్రత్యేక సహవాస్‌కు తగిన ఏర్పాట్లు చేశారు. మన హైదరాబాద్‌లోని రవీంద్రభారతి మాదిరి ఆడిటోరియం – **ఈస్టర్న్ జోనల్ కల్చరల్ సెంటర్, సాల్ట్ లేక్ సిటీలో,** బాబా సహవాస్ కార్యక్రమం నిర్వహించారు. మెహెర్‌బాబా కలకత్తా నగరాన్ని 8 సార్లు పునీతం చేశారని, కలకత్తా కరువు కోరల్లో చిక్కుకొని ఉన్నప్పుడు బాబా తన దివ్య హస్తాలతో బీదలకు అన్నదానం చేశారని శ్రీ సంజయ్‌థాదే వివరించారు. కలకత్తాలో మెహెర్‌బాబా నెరపిన ఆధ్యాత్మిక కార్యక్రమం, మస్తుల సాంగత్యం గురించి, శ్రీ పి.సి. నిగమ్, హమీర్‌పూర్ ఆసక్తికరంగా ప్రసంగించారు. వివిధ బాబా సెంటర్ల నుండి వచ్చిన బాబా ప్రేమికులు భజన గీతాలాపనలతో, నృత్యాలతో ప్రేమికులను ఆనందపరిచారు. శ్రీ ఎస్.డి. లలిత్, రూర్కీ, తన ఉద్యోగరీత్యా ఎదుర్కొన్న కష్టాలు, అవతారుడి వాటిని అధికమించేలా తనకు ప్రసాదించిన శక్తిని ఉద్వేగభరితంగా వివరించారు.

ఆ రోజు సాయంత్రం 6 గంటలకు ప్రార్ధనలు, ఆరతితో సహవాస్ ముగిసింది.

ఫిబ్రవరి 14, ఉదయం 6 నుండి 7.30 వరకు నగరసంకీర్తన జరిగింది.

ఉదయం ఫలహారాలు ముగించుకొని ప్రేమికులు నాలుగు బస్సుల్లో కలకత్తా మహానగరంలో మెహెర్‌బాబా సందర్శించిన దక్షిణేశ్వర్ దేవాలయం, రామకృష్ణ మఠం, శ్రీ వివేకానందుడి, శారదాదేవి ఆలయాలు సందర్శించాం.

రామకృష్ణ మఠంలోనే మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు.

ఆ పిదప, బాబా పాదస్పర్శతో పునీతమైన బొటానికల్ గార్డెన్‌లో అత్యంత పురాతనమైన, పెద్దదైన మర్రి చెట్టును సందర్శించి, మర్రి ఊడల మొదలులో బాబావారి ఆరతి గానం చేశాం. సాయంత్రం 6 గంటల సమయంలో కలకత్తా కాళీ ఆలయాన్ని దర్శించుకుని, అదేరోజు రాత్రి 7 గంటలకు హౌరా స్టేషన్ నుండి మా అనంత ప్రేమ ప్రయాణానికి వీడ్కోలు పలుకుతూ స్వస్థలాలకు బయల్దేరాం.

మేమయితే, మరో రెండ్రోజులు మా ప్రయాణాన్ని కొనసాగిస్తూ,

బీహార్ రాష్ట్రంలో వున్న బౌద్ధ గయకు వెళ్ళాం. ఇక్కడే భగవాన్ బుద్ధునికి జ్ఞానబోధ జరిగిందని బౌద్ధ బిక్షుకులు చెప్తారు. అక్కడనుండి వారణాశిలో గంగా స్నానం, కాశీ అన్నపూర్ణేశ్వరాలయ దర్శనం, ప్రయాగలో త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి, నేనూ నా భార్య భాగ్యనగరానికి తిరిగివచ్చాం.

***

# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్‌దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము.

మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.

# జీవిత సభ్యత్వం

**2016 మార్చి నెలలో పంపిన వారి వివరాలు**

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | మార్చి,16 | జి. సరస్వతి, రాయగడ, ఒరిస్సా | రూ. 1000.00 |
| 2. | మార్చి,16 | టి. జగన్నాథరావు, తగరపువలస, విశాఖపట్నం | రూ. 500.00 |
| | | మొత్తం | **రూ. 1500.00** |

# జీవిత సభ్యత్వం

మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- ఆన్‌లైన్‌లో పంపగోరువారు శ్రీమతి శారద, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సైనిక్‌పురి బ్రాంచి, సికింద్రాబాద్.

**SB A/C NO: 173201000029152,**
**IFSC CODE: IOBA 0001732.**

మెహెర్‌బాబా పత్రిక వార్షిక సభ్యత్వం రూ. 100/- ఆన్‌లైన్‌లో పంపగోరువారు శ్రీమతి శారద, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సైనిక్‌పురి బ్రాంచి, సికింద్రాబాద్.

**SB A/C NO: 173201000027973,**
**IFSC CODE: IOBA 0001732.**

వార్షిక సభ్యత్వం పోస్టులో మనీ ఆర్డర్, బ్యాంకు చెక్కు, లేదా డిమాండ్ డ్రాఫ్ట్, ద్వారా పంపువారు ఈ క్రింది పోస్టలు అడ్రస్సుకు పంపవల్సింది.

## మా అడ్రస్:

ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32, జె.జె. నగర్ కాలనీ పోస్టు, సికింద్రాబాద్-500087.
ఫోన్: 99595-53218. email: malladisukku@gmail.com

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D. Nirmaladevi**

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2014-2016, **Dt.06-01-2014,** Date of Publication 17th of every month, Posted at Patrika Channel on 19 / 20th every month.